APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక
neelagirivartha@gmail.com



## విలేకరులు కావలెను!

ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తూ నిజాలను నిర్భయంగా చెబుతున్న 'నీలగిరివార్త' దినపత్రికకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో విలేకరులు కావలెను. ఆసక్తి ఉన్న వారు 770940 09973 నంబర్‌లో సంప్రదించగలరు.

- నీలగిరివార్త న్యూస్ నెట్‌వర్క్



## సొరంగంలో సహాయక చర్యలు ముమ్మరం

2లో

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | శుక్రవారం | 07-03-2025 | సంపుటి : 15 | సంచిక : 225 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి



## ఎస్సీ వర్గీకరణకు సర్కారు సై!

- ముసాయిదా బిల్లుకు అంగీకారం
- ఆమోదించిన తెలంగాణ కేబినెట్
- తుది మెరుగులు దిద్దాలని సిఎం ఆదేశం

**హైదరాబాద్- నీలగిరివార్త :**
ఎస్సీ వర్గీకరణ ముసాయిదా బిల్లుకు తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. న్యాయ నిపుణుల సలహాలు తీసుకుని ముసాయిదా బిల్లుకు తుది మెరుగులు దిద్దాలని, న్యాయపర చిక్కులు లేకుండా చూడాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో కేబినేట్ భేటీ కొనసాగింది. మాల, మాదిగ, దక్కలి.. ఇలా తెలంగాణలో 59 ఎస్సీ కులాలు ఉన్నాయి. ఆ జాబితాలోని కులాలకు ప్రభుత్వ విద్య, ఉద్యోగాల్లో కొంత శాతం వరకు రిజర్వేషన్

మిగతా 2వ పేజీలో...



## కొత్త మంత్రులు, కొత్త పదవులు!

- సామాజిక సమీకరణ, సీనియారిటీ ప్రాతిపదికన లిస్టు సిద్ధం
- సీఎం రేవంత్ జానారెడ్డి ఇంటికెళ్లటం ప్రాధాన్యత
- అదే సమయంలో తెలంగాణలో కేబినెట్ విస్తరణ పదవుల ఖరారు

**బ్యూరోచీఫ్- నీలగిరివార్త :**
రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటినుంచి ఉత్కంఠ రేపుతున్న మంత్రి వర్గ విస్తరణకు ముహూర్తం ఖరారైంది. మంత్రివర్గ విస్తరణతో పాటుగా ముఖ్య పదవుల భర్తీ పైన ఏఐసీసీ జాబితా కు రూపం ఇచ్చినట్లు

మిగతా 2వ పేజీలో...



## జానారెడ్డికి కీలక పదవి?

2లో

# కమీషన్ల కక్కుర్తితోనే ఎస్ఎల్‌బిఎసి ప్రమాదం

- ప్రమాదానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి
- రెడ్‌జోన్ నివేదికలను విస్మరించిన కాంగ్రెస్ సర్కార్
- సొంతలాభం కోసమే బలవంతంగా పనులు
- ఎనిమిది కుటుంబాల్లో శోకం మిగిల్చిన ప్రభుత్వం
- కాంగ్రెస్ విధానాలపై మండిపడ్డ మాజీ మంత్రి కేటీఆర్



**హైదరాబాద్- నీలగిరివార్త :**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు ఇంకొంతమంది మంత్రులు కమిషన్ల కోసం కక్కుర్తి పడడంతోనే ఎస్.ఎల్.బి. సి టన్నెల్ ప్రమాదం జరిగిందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి.రామారావు ఆరోపించారు. పనులు జరుగుతున్న ప్రాంతాన్ని రెడ్ జోన్‌గా ప్రకటించిన రెండు నివేదికలు ప్రభుత్వం దగ్గర ఉన్నప్పటికీ తమ సొంతలాభం కోసం టన్నెల్ పనులు కొనసాగించి ఎనిమిది మందిని బలిచేశారని ఆగ్రహం వ్యక్తం చేశా- రు. వేల కోట్ల ప్రజాధనం వృథా చేయడంతో పాటు ఎనిమిది కుటుంబాల్లో ఎడతెగని శోకానికి కారణమైన ప్రమాదానికి రాష్ట్ర కేబినేట్ బాధ్యత వహిచాలని ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. టన్నెల్ పనులు చేస్తున్న జైప్రకాష్ అసోసియేట్స్ లిమిటెడ్ 2020లో అంబర్గ్ టెక్ ఏజి అనే సంస్థతో టన్నెల్ ప్రాంతంలో ఓ సర్వే నిర్వహించారని చెప్పారు. టన్నెల్ సిస్మిక్ ప్రెడిక్షన్ (టిఎస్‌పి) సర్వే చేసి మొన్నటి ప్రమాదాన్ని 2022లోనే అంబర్గ్ టెక్ ఏజి ఊహించి హెచ్చరించిందని అన్నారు. టన్నెల్‌లోని 13.88 కి.మీ నుండి 13.91 కి.మీ మధ్య ఫాల్ట్ జోన్ ఉందని స్పష్టంగా చెప్పారని, ఆ ప్రాంతంలోని రాళ్లు ధృడంగా లేకపోవడంతో పాటు నీటి లీకేజీలు భారీగా ఉన్న సంగతిని హైలెట్ చేశారని తెలిపారు. ఆ రిపోర్ట్‌లో ఉన్నట్టుగానే మొన్నటి ప్రమాదం ఫాల్ట్ జోన్‌లోనే జరిగిందని అన్నారు. 2022లోనే జియాలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా మాజీ డైరెక్టర్ జనరల్ మండపల్లి రాజుతో పాటు జైప్రకాష్ అసోసియేట్స్ భూగర్భ శాస్త్రవేత్త రితురాజ్ దేశ్ముఖ్‌లు చేసిన మరో

మిగతా 2వ పేజీలో...



## ఎక్కడ రేవంత్ బాధ్యతలు తీసుకుంటే అక్కడ బీజేపీదే గెలుపు

2లో

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రజాస్వామ్యం ఓటమి

- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత విమర్శలు
- పార్టీలు, సిద్ధాంతపరంగా ఓట్లు చీలటం
- వల్ల బీసీ అభ్యర్థి గెలవలేదు
- ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే బీసీ రిజర్వేషన్లపై 3 బిల్లులు పెట్టాలి



**బ్యూరో ఛీఫ్ నీలగిరివార్త :**
కరీంనగర్ పట్టభద్రుల ఎన్నికల్లో ప్రజాస్వామ్యం ఓడిపోయిందన్నారు ఎమ్మెల్సీ కవిత. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీలు గెలిచాయి. ప్రజాస్వామ్యం ఓడిపోయిందన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలో బీసీయేతర అభ్యర్థులను బరిలోకి దింపింది. పార్టీలపరంగా, సిద్ధాంత పరంగా ఓట్లు చీలాయి, కాబట్టి పోటీలో ఉన్న బీసీ అభ్యర్థి గెలవలేదు అన్నారు. ఇద్దరు అగ్రవర్ణాల అభ్యర్థులు ఉన్నప్పుడు బీసీ లందరూ కలవాలన్న నినాదంతో ప్రసన్న హరికృష్ణకు చాలా ఓట్లు వచ్చాయి. కాబట్టి చట్టసభల్లో కూడా బీసీలకు రిజర్వేషన్లు ఉ ండాలన్నారు. బీసీ రిజర్వేషన్లు ఉంటే ఆ స్థానంలో కచ్చితంగా అన్ని పార్టీలు బీసీకే టికెట్ ఇచ్చేవి అన్నారు. ప్రభుత్వానికి

మిగతా 2వ పేజీలో...

# పార్లమెంటులో నిలదీయండి

- పోలవరం ఎత్తు తగ్గింపు..విశాఖ స్టీల్ ప్రైవేటీకరణలపై మాట్లాడండి
- డి లిమిటేషన్ వ్యవహారంపైనా కేంద్రాన్ని నిగ్గదీయండి
- పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ఎంపిలకు జగన్ సూచన



**అమరావతి- నీలగిరివార్త :**
రాష్ట్ర ప్రయోజనాల విషయంలో ఎక్కడా రాజీ పడొద్దు.. రాష్ట్ర సమస్యలపై పార్లమెంటులో గట్టిగా గళం వినిపించండని, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీలకు వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ దిశానిర్దేశం చేశా- రు. తాడేపల్లి వైసీపీ కేంద్ర కార్యాలయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో జగన్ మాట్లాడుతూ.. రాష్ట్రానికి జీవనాడి పోలవరం ప్రాజెక్టు

మిగతా 2వ పేజీలో...

# కాంగ్రెస్ పార్టీకి కర్రుకాల్చి వాత పెట్టారు

- ఇప్పటికైనా ఇచ్చిన హామీలు నెరవేర్చండి
- ఎమ్మెల్సీల విజయంతో మా బాధ్యత పెరిగింది
- ప్రజా సమస్యలపై ఇక చట్టసభల్లో నిలదీస్తాం
- సిఎం రేవంత్ గాలి మాటలకు సమాధానం చెప్పాలి
- మీడియా సమావేశంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



**హైదరాబాద్- నీలగిరివార్త :**
ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను ఆశీర్వదించి అఖండ విజయాన్ని కట్టబెట్టిన తెలంగాణ సమాజానికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు . బీజేపీ రెండు ఎమ్మెల్సీ స్థానాలను కైవసం చేసుకున్న సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 'ఈ విజయం తెలంగాణ సమాజానికి, ఉ పాధ్యాయులకు అంకితం ఇస్తున్నామని అన్నారు.రెండు ఎమ్మెల్సీలు ఏక కాలంలో రావడం చాలా సంతోషం. గత పార్లమెంటు ఎన్నికల్లో ప్రత్యామ్నాయ పార్టీగా బీజేపీని ఆదరించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన కొద్దీ నెలల్లోనే కాంగ్రెస్ తో సమానంగా తెలంగాణ సమాజం బీజేపీకి ఎంపీ సీట్లు కట్టబెట్టింది . మూడు స్థానాల్లో రెండు కీలకమైనవి. కాంగ్రెస్ సిట్టింగ్ స్థానంలో బీజేపీని గెలిపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మోసం చేశాయని గ్రహించే రాష్ట్ర ప్రజలు బీజేపీని గెలిపించారని కిషన్ రెడ్డి అన్నారు. రెండు ఎమ్మెల్సీల విజయంతో బీజేపీ బాధ్యత మరింత పెరిగిందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి బీజేపీపైన అనేక తప్పుడు ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో వైఫల్యం చెందిందని కేంద్ర మంత్రి వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత జరిగిన రెండు ఎన్నికల్లో బీజేపీని గెలిపించారని.. కాంగ్రెస్ కు కర్రు కాల్చి వాత పెట్టారని కిషన్ రెడ్డి అన్నారు. శాసన మండలి, సభలో ప్రజల సమస్యలపైన ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తాం అన్నారు. శాసన మండలి, సభలో తెలంగాణ ప్రజల గుండె చప్పుడు వినిపిస్తాం. తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కార్ రావాల్సిన అవసరం ఉంది. డబుల్ ఇంజన్ సర్కార్ వస్తే తెలంగాణ ఉద్య మకారుల ఆకాంక్షలు నెరవేరుతాయన్నారు. ఈ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ పాలనకు రెఫరండమని తాము అనడం లేదు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ఇప్పటివరకైనా నెరవేర్చాలని గుర్తు చేస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ గిఫ్ట్ మాకు అవసరం మాకు లేదు.. రాహుల్ గాంధీకి ఇచ్చుకోండి. తెలంగాణ ప్రజలు మాకు గిఫ్ట్ ఇస్తున్నారు.. ఇస్తారు. హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ లోనూ బీజేపీ అధికారంలోకి వస్తుందని కిషన్ రెడ్డి కాంగ్రెస్‌ను విమ ర్శించారు. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి గాలి మాటలకు సమాధానం చెప్పాలా అని షన్‌రెడ్డి ప్రశ్నించారు. సీఎం గాలి మాట లకు సమాధానం, సంజాయిషీ ఇవ్వాల్సిన అవసరం లేదు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచా రంలో రేవంత్‌రెడ్డి నాపై ఇష్టమొచ్చినట్లు మాట్లాడారు. ఆ ఆరోప ణలకు ప్రజలే స= ైన సమాధానం ఇచ్చారు. ప్రజా తీర్పు.. కాంగ్రెస్ పాలనకు చెంప పెట్టులాంటి దన్నారు. ప్రజలకు ఇచ్చిన

మిగతా 2వ పేజీలో...




## కాంగ్రెస్ పాలనలో అంతా అశాంతే..

- ఏ ఒక్క వర్గమూ సంతోషంగా లేదు
- స్కాలర్‌షిప్‌లు రాక విద్యార్థుల తీవ్ర ఇబ్బందులు
- రేవంత్‌రెడ్డి అవగాహన లేని పాలనతో కష్టాలు
- హరీశ్‌రావు

**హైదరాబాద్- నీలగిరివార్త :**
కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో ఓ వర్గం సంతోషంగా లేరని సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శిం చారు. పాలనపై అవగాహన సీఎం రేవంత్‌రెడ్డి అవగాహనరాహిత్యంతో అందరూ ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా స్కాలర్‌షిప్‌ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం

మిగతా 2వ పేజీలో...



## ఎమ్మెల్సీ అడగను

**కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి**

**హైదరాబాద్- నీలగిరివార్త :**
తాను ఎమ్మెల్సీ అడగటం లేదని, తాను అడగనని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సీనియర్ నేత జగ్గారెడ్డి స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ కావాలని దేబురించే పరిస్థితి తనకు లేదన్నారు. తనకు పార్టీ ఇప్పటికే అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్ ఇచ్చిందని, పోటీ చేసినా పరిస్థితులు అనుకూలించక

మిగతా 2వ పేజీలో...

# విజయవాడలో ఎన్టీఆర్ ట్రస్ట్ భవనం

- శంకుస్థాపన చేసిన ట్రస్టీ నారా భువనేశ్వరి
- వచ్చే ఏడాదికల్లా అందుబాటులోకి తెస్తామని ప్రకటన



**విజయవాడ- నీలగిరివార్త :**
విజయవాడలో ఎన్టీఆర్ ట్రస్టు భవన్ నిర్మాణానికి ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి గురువారం ఉదయం శంఖుస్థాపన చేశారు. స్థానిక సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శంకుస్థాపన కార్యక్రమంలో భువనేశ్వరి పాల్గొన్నారు. విజయవాడ టీచర్స్ కాలనీలోని సాయిబాబా గుడి వీధిలో 600 గజాల స్థలంలో భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని పాల్గొన్నారు. ఈ సందర్భంగా నారా భువనేశ్వరి మాట్లాడుతూ.. ఐదంతస్థుల భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయడం చాలా సంతోషంగా ఉందని.. సమాజానికి ఏది అవసరమో, సేవభావంతో

మిగతా 2వ పేజీలో...

# బిజెపితో బిఆర్ఎస్ కుమ్మక్కు

- ఈ రెండు పార్టీల మధ్య లోపాయికారి ఒప్పందం
- మంత్రుల ఘాటు విమర్శలు

**హైదరాబాద్- నీలగిరివార్త :**
ఎమ్మెల్సీ కాంగ్రెస్‌ను ఓడించేందుకు బిజెపి, బిఆర్ఎస్ కుట్ర చేసిందని తెలంగాణ ఐటిశాఖ మంత్రి శ్రీధర్ బాబు విమర్శిం చారు. ఎమ్మెల్సి ఎన్నికల్లో బిజెపి, బిఆర్ఎస్ కుమ్మక్కయ్యాయని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలపై గాంధీభవన్ లోఆయన మీడియాతో మాట్లాడారు. బిజెపి, బిఆర్ఎస్ కలిసి రంజాన్ గిఫ్ట్ ఇచ్చాయా అని ప్రశ్నించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి, బిఆర్ఎస్ కలిసి పని చేశాయని బిఆర్ఎస్ బలం అంతా పెట్టి బిజెపికి సపోర్ట్ చేసిందని తెలిపారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థిని ఆ రెండు పార్టీలు కలిసి ఓడించాయని చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించడం


మిగతా 2వ పేజీలో...

శుక్రవారం
07- 03- 2025

## ఎక్కడ రేవంత్ బాధ్యతలు తీసుకుంటే అక్కడ బీజేపీ గెలుపు తథ్యం

**హైదరాబాద్- నీలగిరివార్త :** కరీంనగర్.. నిజామాబాద్.. మెదక్.. ఆదిలాబాద్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ గెలుపు నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ విమర్శలు గుప్పించారు. సీఎం రేవంత్ రెడ్డి ఎక్కడ బాధ్యత తీసుకుంటే అక్కడ బీజేపీ గెలుస్తుందని అన్నారు. రేవంత్ ఎక్కడ అడుగుపెడితే అక్కడ కాంగ్రెస్ భస్మమే అని ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికల సమయంలో మహబూబ్‌నగర్, మల్కాజిగిరి బాధ్యత తీసుకుంటే.. ఆయా స్థానాల్లో బీజేపీ గెలిచిందని గుర్తుచేశారు. హిమాచల్ ప్రదేశ్, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచార బాధ్యత తీసుకుంటే అక్కడ కూడా బీజేపీనే గెలిచిందని అన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు స్టార్ క్యాంపెయినర్‌గా వెళ్తే అక్కడ కూడా బీజేపీనే గెలిచిందని పేర్కొన్నారు. కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఎప్పుడూ లేనివిధంగా ముఖ్యమంత్రి హోదాలో క్యాంపెయిన్ చేశారని చెప్పారు. కానీ అనూహ్యంగా అక్కడ కూడా బీజేపీ అభ్యర్థినే విజయం సాధించారని.. ఇందులో మర్మం ఏమిటో అని సందేహం వ్యక్తం చేశారు. ఈ మర్మం "భడే భాయ్ – ఈ చోటే భాయ్" కే తెలియాలని అన్నారు.





## సొరంగంలో సహాయక చర్యలు ముమ్మరం

### మృతులను గుర్తించేందుకు కేరళ జాగిలాలు

**నాగర్ కర్నూలు- నీలగిరివార్త :**
నాగర్ కర్నూలు జిల్లా అమ్రాబాద్ మండలం దోమలపెంట సమీపంలోని ఎస్ఎల్‌బీసీ సొరంగ మార్గంలో చిక్కుకుపోయిన 8 మంది జాడను గుర్తించేందుకు సహాయక చర్యలు వేగవంతమయ్యాయి. ఇందుకోసం కేరళ నుంచి ఆర్మీ హెలికాప్టర్లలో రెండు క్యాడవర్ జాగిలాలను తీసుకువచ్చారు. కేరళ ప్రత్యేక పోలీసు బృందం, జిల్లా కలెక్టర్ సంతోష్.. విపత్తు నిర్వహణ అధికారులతో సమావేశమయ్యారు. 8మంది చిక్కుకున్న ప్రాంతాలపై ప్రాథమిక అంచనాలు వేస్తున్నారు. ఎస్ఎల్‌బీసీ సొరంగంలో సమస్యాత్మకంగా మారిన బురద, మట్టిని తొలగించేందుకు అధికారులు తొలిసారి వాటర్ జెట్‌లను వినియోగిస్తున్నారు. సొరంగంలో చిక్కుకుపోయిన వారిని కనుగొనేందుకు అధికారులు 13 రోజులుగా చేస్తున్న కృషి ఫలించడం లేదు. ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, సింగరేణి, ర్యాట్ హోల్ మైన్స్, హైడ్రా తదితర ఏజెన్సీల నిపుణులు బురద తొలగింపు పనుల్లో నిమగ్నమయ్యారు. ఫలితం తేలకపోవడంతో తొలిసారిగా వాటర్ జెట్‌లను వినియోగిస్తున్నారు. టన్నెల్ బోరింగ్ మిషిన్(టీబీఎం)పైన, చుట్టుపక్కల పేరుకుపోయిన బురదపై వీటితో నీటిని పంప్ చేస్తున్నారు.మరోవైపు సొరంగంలో ప్రమాదకరంగా ఉన్న షీర్‌జోన్ ప్రాంతంలో రోబోల సేవలను వినియోగించే అవకాశాన్ని పరిశీలించేందుకు హైదరాబాద్‌కు చెందిన ఎన్‌వీ రోబోటిక్స్ ప్రతినిధుల బృందం టన్నెల్‌ను సందర్శించింది. సీఎం రేవంత్‌రెడ్డి టన్నెల్‌ను సందర్శించిన సమయంలో అవసరమైతే రోబోలను వినియోగిస్తామని ప్రకటించారు. ఈ మేరకు రోబోటిక్స్ సంస్థ ప్రతినిధులు సాధ్యాసాధ్యాలను పరిశీలించారు.

## బిజెపితో బిఆర్ఎస్ కుమ్మక్కు

మొదటిపేజీ తరువాయి..
ద్వారా కాంగ్రెస్ పార్టీకి రంజాన్ గిఫ్ట్ ఇచ్చామని బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలకు శ్రీధర్ బాబు కౌంటర్ ఇచ్చానన్నారు. తాము బిజెపికి ఎన్నో గిఫ్టులు ఇచ్చామని, త్వరలోనే రిటర్న్ గిఫ్ట్ ఇస్తామని శ్రీధర్ బాబు పేర్కొన్నారు. మంత్రి శ్రీధర్‌బాబు మాట్లడుతూ.. కాంగ్రెస్‌ను ఓడించడానికి భాజపా, భారాస కలిసి పనిచేశాయన్నారు. పట్టభద్రులకు నైపుణ్యాన్ని పెంచాలని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశర చేస్తున్నారని తెలిపారు.ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాజపా, భారాస రెండూ కలిసే కాంగ్రెస్‌ను ఓడించాయని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. ఎమ్మెల్సీ ఫలితాలపై ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. 'అభ్యర్థిని పెట్టకుండా భాజపాతో కలిసి భారాస కుమ్మక్కయ్యిందని అన్నారు. ఈ రెండు పార్టీలు ఒకటే అని తేలిందన్నారు. కేటీఆర్, హరీశ్‌రావు నియోజకవర్గాల్లో ఎన్నికలు జరిగాయి. ఎమ్మెల్సీ ఎన్నికల్లో వారిద్దరు ఎవరికి ఓటేశారో చెప్పాలి. తక్కువ ఓట్లతోనే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓడిపోయాం. ఈ ఓటమిపై సమీక్షించుకుంటామని అన్నారు. ఇదిలావుంటే అంబర్‌పేటలో తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించారు. నియోజకవర్గంలో బాగ్ అంబర్‌పేట, నల్లకుంట, బర్కత్‌పురా ప్రాంతాల్లో రూ.4.90 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపి కాంగ్రెస్ సీనియర్ నేత విహెచ్, అంబర్ పేట కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి రోహిన్ రెడ్డి పలువురు నేతలు, అధికారులు ఉన్నారు. ఈ సందర్భంగా పొన్నం మాట్లాడారు?బిఆర్ఎస్ పాలనలో రాష్టంలో ఆర్థిక విధ్వసం జరిగిందని అన్నారు. రాష్టాల అభివృద్ధికి కేంద్రం సహకరించాలని కోరారు. రాష్టాభివృద్ధికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సహకరించట్లేదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలకు కిషన్ రెడ్డి అడ్డొస్తున్నారని పొన్నం ప్రభాకర్ ధ్వజమెత్తారు.

## తెలంగాణ కేబినేట్ కీలక నిర్ణయం

**హైదరాబాద్- నీలగిరివార్త :**
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన క్యాబినెట్ సమావేశం దాదాపు ఆరు గంటలపాటు సుదీర్ఘంగా సాగింది. ఈ భేటీలో మంత్రిమండలి పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఎస్సీ వర్గీకరణ ముసాయిదా బిల్లుకు తెలంగాణ క్యాబినెట్ ఆమోదవ ుద్ర వేసింది. ఫ్యూచర్ సిటీ బోర్డుకు సైతం మంత్రిమండలి ఆమోదం తెలిపింది. ఉగాది నుంచి 'భూ భారతి' అమలు చేయాలని తీర్మానం చేసింది. ఈ సందర్భంగా రాష్ట్ర యువతకు మంత్రిమండలి శుభవార్త చెప్పింది. 10,950 విలేజ్ లెవెల్ ఆఫీసర్స్ పోస్టుల భర్తీకి ఆమోదం తెలిపింది.

# జానారెడ్డికి కీలక పదవి?

- ప్రభుత్వ ముఖ్య సలహాదారుగా అవకాశం
- త్వరలో జరగబోయే ఎమ్మెల్సీ అభ్యర్థులపై చర్చ!

**బ్యూరో ఛీఫ్ నీలగిరివార్త :**
మాజీమంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జానారెడ్డికి రాష్ట్ర ప్రభుత్వంలో కీలక పదవి ఇచ్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఆయన్ను ప్రభుత్వ ముఖ్య సలహాదారుగా నియమించనున్నట్లు సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం జరుగుతున్నది. ఈ మేరకు ఈ మధ్యాహ్నం సీఎం రేవంత్‌రెడ్డి అత్యవసరంగా మాజీ మంత్రి నివాసానికి వెళ్లడంతో ఈ వార్తలు గుప్పుమంటున్నాయి. కేబినెట్ భేటీకి ముందు సీఎం రేవంత్‌రెడ్డి జానారెడ్డితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రిని శాలువా, ఫ్లవర్ బొకేతో మాజీ



మంత్రి సత్కరించారు. అయితే, ప్రభుత్వం అడిగితే సలహాలు ఇస్తానని నిన్న జానారెడ్డి అన్నారు. దీంతో జానారెడ్డికి ప్రభుత్వ ముఖ్య సలహాదారు పోస్టు ముఖ్యమంత్రి ఆఫర్ చేసినట్లు సమాచారం. గతంలో అనేక శాఖలకు మంత్రిగా పని చేసిన అనుభవం, పట్టుఉన్న జానారెడ్డితో సీఎం ఏం చర్చించారనేది ఆసక్తిగా మారింది. కాగా, జానారెడ్డి కొంతకాలంగా ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. తన ఇద్దరు కుమారులు చట్టసభలకు ఎన్నికయ్యారు. రఘువీర్‌రెడ్డి నల్లగొండ ఎంపీగా, జయవీర్‌రెడ్డి నాగార్జునసాగర్ ఎమ్మెల్యేగా గెలిచారు.

**త్వరలో జరగబోయే ఎమ్మెల్సీ అభ్యర్థులపై చర్చ!**
త్వరలో జరగబోయే ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీపై కూడా వీరిద్దరి మధ్య చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. నల్గొండ జిల్లాకు చెందిన ఓ సీనియర్ నేత పేరు ఎమ్మెల్సీ పదవికి జానారెడ్డి సిఫార్సు చేసినట్లు తెలుస్తోంది. జానారెడ్డిపై ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆరోపణలు చేస్తున్న క్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి అత్యవసరంగా ఆయన నివాసానికి వెళ్లడం రాష్ట్ర రాజకీయ వర్గాల్లో ఉత్కంఠగా మారింది.

# పార్లమెంటులో నిలదీయండి

మొదటిపేజీ తరువాయి..
నిర్మాణంలో ఎత్తు ఎంతో కీలకం అన్నారు. ఈ ప్రాజెక్టు ఎత్తు తగ్గింపు రాష్ట్ర ప్రయోజనాలకు తీవ్ర విఘాతం.. కేంద్ర కేబినెట్‌లో ఇద్దరు టీడీపీ మంత్రులున్నా.. పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గింపుపై కేంద్ర నిర్ణయాన్ని వ్యతిరేకించక పోవడం దారుణం అన్నారు. రాష్ట్రానికి అన్యాయం జరుగుతున్నా.. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో నిమ్మకు నీరెత్తినట్టు టీడీపీ ఎంపీలు వ్యవహరిస్తున్నారని జగన్ మండిపడ్డారు.. ఆంధ్రుల హక్కుగా, ఎన్నో త్యాగాలతో సాధించుకున్న విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ఎలాగైనా కాపాడుకోవాలి.. ప్రైవేటీకరణ జరగకుండా కేంద్రంపై ఒత్తిడి తేవాలని సూచించారు. నియోజకవర్గాల పునర్విభజనపై రకరకాలుగా చర్చ సాగుతుంది.. ఉత్తరాదిలో పెరిగనట్లుగా దక్షిణాదిన సీట్లు పెరగవన్న ప్రచారం ఉంది.. నియోజకవర్గాల పునర్విభజన విషయంలో కేంద్రం నుంచి స్పష్టత వచ్చేలా పార్లమెంటలో ప్రస్తావించాలని ఎంపీలకు వైఎస్ జగన్ సూచించారు.. కేంద్రం, రాష్ట్రంలో ఒకేసారి ఎన్నికలు జరిగితే, ఈవీఎంలు కాకుండా బ్యాలెట్ విధానంలో ఎన్నికల కోసం డిమాండ్ చేయాలి.. అభివృద్ధి చెందిన దేశాల్లో బ్యాలెట్ విధానంలోనే ఎన్నికలు జరుగుతున్నాయి.. మొదట్లో ఈవీఎంలతో పోలింగ్ నిర్వహించిన దేశాలు ఆ తర్వాత బ్యాలెట్ విధానానికే మారాయని గుర్తుచేశారు. నిరుపేదలకు వైద్య విద్యను మరింత అందుబాటులోకి తెచ్చేందుకు వైసీపీ ప్రభుత్వంలో కొత్తగా 17 మెడికల్ కాలేజీల నిర్మాణం చేశాం.. పూర్తయిన మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ దిశలో చంద్రబాబు ప్రభుత్వం ఉందని.. విద్యార్థులకు వైద్య విద్య.. ప్రతి జిల్లాలో పేదలకు అత్యాధునిక వైద్యాన్ని ఉచితంగా అందించే ఉద్దేశంతో కొత్త మెడికల్ కాలేజీలు నిర్మించామన్నారు.. ఎన్నో వ్యవప్రయాసలకోర్చి అన్ని రకాలుగా నిధులు, భూములు సేకరించి కాలేజీలను నిర్మించాం.. వాటిని ప్రైవేటుపరం చేస్తూ మంచి ఉద్దేశాలను కూటమి ప్రభుత్వం నీరుగారుస్తోందని దుయ్యబట్టారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తు, విశాఖ స్టీల్ ప్లాంట్, మిర్చికి మద్దతు ధర.. వన్ నేషన్ వన్ ఎలక్షన్.. రాష్ట్రంలో కొత్త మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ.. ఇంకా పలు అంశాలపై ఎంపీల సమావేశంలో చర్చ సాగగా.. డీలిమిటేషన్‌పైనా ఎంపీల సమావేశంలో ప్రస్తావనకు వచ్చింది.. నియోజకవర్గాల పునర్విభజనపై స్పష్టత రావాలి.. ఆ మేరకు కేంద్రం స్పందించేలా చొరవ చూపాలి.. సమావేశంలో పార్టీ ఎంపీలకు వైఎస్ జగన్ సూచించారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రజాస్వామ్యం ఓటమి


మొదటిపేజీ తరువాయి..
చిత్తశుద్ధి ఉంటే బీసీ రిజర్వేషన్లపై మూడు బిల్లులు పెట్టాలి. విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో రిజర్వేషన్ల పెంపునకు వేర్వేరు బిల్లులు పెట్టాలి అన్నారు. విద్య, ఉద్యోగ రంగాల్లో బీసీలకు రిజర్వేషన్ కేంద్ర రాష్ట్ర ఉమ్మడి జాబితాలో ఉంటుంది. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల అంశం కేవలం రాష్ట్రం పరిధిలో ఉంటుందని తెలిపారు. పట్టణ స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించడానికి కేసీఆర్ రాష్ట్రస్థాయి లోనే చట్టంతెచ్చి సాధ్యం చేశారు. రాష్ట్రస్థాయిలో చట్టం ద్వారా స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు పెంచే అవకాశం ఉందన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం అందుకు విరుద్ధంగా అడుగులు వేస్తోంది.మూడు ఒకే బిల్లులో పెట్టి స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లను పెంచకుండా కుట్ర చేస్తుందని తెలిపారు. మూడు అంశాలను ఒకే బిల్లులో పెడితే న్యాయవివాదం తలెత్తుతుంది. జనాభాలో 50 శాతానికి పైగా ఉన్న బీసీలకు సంబంధించిన అంశం కాబట్టి ప్రభుత్వం ఈ విషయాన్ని సీరియస్ గా తీసుకోవాలి అన్నారు. ఇది గంభీరమైన అంశం కాబట్టి ప్రభుత్వం తీవ్రంగా ఆలోచించి నడుచుకోవాలి అన్నారు.

# విజయవాడలో ఎన్టీఆర్ ట్రస్ట్ భవనం

మొదటిపేజీ తరువాయి..
అది చేసేందుకు ఎన్టీఆర్ ట్రస్టు ఎప్పుడూ ముందు ఉంటుందని తెలిపారు. ప్రజలకు ఏదైతే చెప్పామో అది చేసి చూపటమే ఎన్టీఆర్ ట్రస్ట్ లక్ష్యమని పేర్కొన్నారు. రక్తదానంతో పాటు తలసేమియా వ్యాధితో బాధపడే చిన్నారులను ఆదుకునే లక్ష్యంతో ఇక్కడ సేవలు అందిస్తామని భువనేశ్వరి స్పష్టం చేశారు. అత్యవసర వైద్య సేవకు ట్రస్టు తలు పులు ఎప్పుడు కొట్టినా 24 గంటలూ అందుబాటులో ఉంటామన్నారు. ఫిబ్రవరి 2026లో విజయవాడలో ఎన్టీఆర్ ట్రస్ట్ సేవలు అందుబాటులోకి వస్తాయని నారా భువనేశ్వరి చెప్పారు. విద్య, వైద్య సేవా కార్యక్రమాలు రాష్ట్రంలో మరింత విస్తృతం చేసే లక్ష్యంతో భవన నిర్మాణం చేపడతామన్నారు. సమాజానికి తిరిగి ఇవ్వాలని దాతృత్వం చాటుకునే వారు తమతో చేతులు కలపాలని కోరుతున్నామన్నారు. 25 ఏళ్లుగా నిరంతర సేవలు అందిస్తున్నామని, ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా హైదరాబాద్‌లో ప్రారంభమైన ఎన్టీఆర్ ట్రస్ట్ సేవలు వివిధ ప్రాంతాలకు విస్తరిస్తున్నామన్నారు. నైపుణ్యం శిక్షణ ద్వారా మహిళలు, నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామ న్నారు. నిరుపేద విద్యార్థులు ఎందరికో ఉచిత విద్య ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా అందిస్తున్నామని, ఎప్పుడు ఎక్కడ విపత్తులు వచ్చినా సేవలు అందిం చేందుకు ఎన్టీఆర్ ట్రస్ట్ ఎప్పుడూ ముందుంటోందని పేర్కొన్నారు. న్యూట్రిఫుల్ యాప్ ద్వారా డైట్ వివరాలు అందిస్తున్నామని, రక్తదానాన్ని ప్రతీ ఒక్కరూ అలవాటుగా మార్చుకోవాలని కోరుతున్నానని నారా భువనేశ్వరి అన్నారు.

# కాంగ్రెస్ పాలనలో అంతా అశాంతే..

మొదటిపేజీ తరువాయి..
వ్యవహరిస్తున్న తీరు పేద, మధ్యతరగతి విద్యార్థులకు శాపంగా విమర్శించారు. విదేశీ విద్యా పథకం కింద ఎంపికై, విదేశాలకు వెళ్లిన విద్యార్థులు స్కాలర్ షిప్ డబ్బులు రాక ఆవేదన చెందుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లయినా లేకపోవడం దుర్మార్గమన్నారు. నిధులు విడుదల చేయకుండా తాత్సారం చేస్తుండడం.. పేద, మధ్యతరగతి విద్యార్థులకు శాపంగా మారుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే విషయమై డిసెంబర్‌లో జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే, విద్యార్థులు ఇబ్బంది పడుతున్న విషయం ప్రభుత్వం దృష్టికి రాలేదని, స్కాలర్‌షిప్‌ల బకాయిల విడుదలకు మార్చి వరకు సమయం ఉందని మంత్రి సీతక్క సమాధానం ఇచ్చారని గుర్తుచేశారు. ఆ మాట చెప్పి మూడు నెలలు పూర్తి కావస్తుందని, ఇప్పటివరకు మూడు రూపాయల బకా యిలు కూడా చెల్లించిన దాఖలు లేవని వెల్లడించారు. రేవంత్ సర్కారుకు బడా కాంట్రాక్టర్లకు బిల్లులు విడుదల చేయడంపై ఉన్న ధ్యాస, పేద విద్యార్థుల చదువులకు బకాయిలు చెల్లించడంపై లేదని మండిపడ్డారు.



ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సహా అగ్రవర్ణ పేద విద్యార్థులు విదేశాలకు వెళ్లి, ఉన్నత చదువులు చదవాలనే లక్ష్యంతో కేసీఆర్ ప్రారంభించిన విదేశీ విద్య పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నీరుగారుస్తున్నదని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటివరకు ఒక్క విద్యార్థిని కూడా ఈ పథకం కింద ఎంపిక చేయలేదన్నారు. ఏడాదిన్నరగా ప్రక్రియ దరఖాస్తుల దశలోనే నిలిచిపోయిందని చెప్పారు. కొం దరు దరఖాస్తుదారులు ఇప్పటికే అప్పులు చేసి విదేశీ విద్యకు వెళ్లగా, మరికొందరు ఆర్థిక పరిస్థితులు అనుకూలించక పథకంలో ఎంపిక అవుతామేమో అనే ఆశతో ఇక్కడే ఉండి ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం మొద్దునిద్రను వీడి తక్షణమే స్కాలర్షిప్ బకా యిలను విడుదల చేయాలని, విదేశీ విద్య పథకం లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తిచేసి పేదలకు విదేశాల్లో చదివే అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఎస్సీ వర్గీకరణకు సర్కారు సై!

మొదటిపేజీ తరువాయి..
ఉంటుంది. తెలంగాణలో అది 15 శాతం ఉంది. అంటే వందలో 15 ఉద్యోగాలు ఈ కులాలకు చెందిన వారికే ఇస్తారు. అయితే, ఆ జాబితాలోని కులాల మధ్య కూడా అసమానతలు ఉన్నాయి. అందులో కొన్ని కులాలు ముందున్నాయి, మరి కొన్ని కులాలు వెనుకబడి ఉన్నాయని ఆయా కులాల వారు చెబుతూ వచ్చారు. దీనివల్ల ఎస్సీలకు మొత్తంగా ఇచ్చిన రిజర్వేషన్లను కొన్ని కులాలే ఉపయోగించుకుని ముందుకు వెళ్తున్నాయనీ, మిగతా వారు వెనుకబడే ఉంటున్నారనీ ఇతర కులాల వారు ఆరోపిస్తూ వస్తున్నారు. అందుకే ఎస్సీలకు ఇచ్చిన 15 శాతం రిజర్వేషన్‌ను తిరిగి, కులాల మధ్య విభజించి పంచాలనే డిమాండ్ వినిపించింది. ప్రధానంగా రిజర్వేషన్ ఫలితాలు మాలలు వారు ఎక్కువ అనుభవించారు కాబట్టి, ఎస్సీ కులాలను వర్గీకరణ జరపాలంటూ మాదిగలు పోరాడారు. మందకృష్ణ మాదిగ తెలుగునాట ఆ పోరాటంలో ముందు ఉండి అందరిని నడిపించారు.

## కొత్త మంత్రులు, కొత్త పదవులు!

మొదటిపేజీ తరువాయి..
ప్రచారం సాగుతోంది. సామాజిక సమీకరణాలు సీనియార్టీ ప్రాతిపదికన ఈ లిస్టు సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ ఒక్కస్థానాన్ని కూడా గెలుచుకోలేకపో యింది. దీంతో పార్టీలో మార్పులు చేర్పులు తప్పనిసరని అధిష్టానం భావిస్తోంది. అందులో భాగంగా రేవంత్ రెడ్డి రెండు రోజుల పర్యటనకు ఢిల్లీ వెళ్లనున్నారు. ఈ పర్యటనలో కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపే అవకాశం కనిపిస్తోంది. మరోవైపు ఈ మధ్నాహ్నం సీఎం రేవంత్ పార్టీ సీనియర్ నేత జానారెడ్డికి ఇంటికి వెళ్లటం ప్రాధాన్యత సంతరించుకుంది. ఆయనకు ప్రభుత్వంలో కీలకపదవి ఇవ్వనున్నారనే ప్రచారం సాగుతోంది ఆయనను ప్రభుత్వ సలహాదారుగా నియమిస్తారని తెలుస్తోంది. ఇక అదే సమయంలో తెలంగాణలో కేబినెట్ విస్తరణ పదవుల ఖరారు పైన కీలక చర్చలు జరుగుతున్నాయి పార్టీ తో పాటు ప్రభుత్వంలో ప్రక్షాళన దిశగా అడుగులు పడుతున్నాయి. కేబినెట్ లో ఖాళీగా ఉన్న ఆరు స్థానాల భర్తీతో పాటుగా డిప్యూటీ స్పీకర్ పదవి పైన ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. చీఫ్ విప్.. కార్పోరేషన్ ఛైర్మన్ల పదవులు భర్తీ చేయనున్నారు. అందులో భాగంగా డిప్యూటీ స్పీకర్ పదవి లంబాడా వర్గానికి ఇవ్వాలని డిసైడ్ అయినట్లు తెలుస్తోంది.నల్లగొండ జిల్లాకు ఉప సభాపతి పదవి దక్కటం దాదాపు ఖాయమైంది.

## కమీషన్ల కక్కుర్తితోనే ఎస్ఎల్‌బిఎసి ప్రమాదం

మొదటిపేజీ తరువాయి..
సర్వే రిపోర్ట్ కూడా ప్రభుత్వం దగ్గర ఉందని పేర్కొన్నారు. ఆ నివేదిక ప్రకారం టన్నెల్ ఉపరితలాన్ని సరిగా అంచనా వేయకుండానే నిర్మాణాన్ని మొదలుపెట్టారని చెప్పారు. ఎస్.ఎల్.బి.సి టన్నెల్లో ప్రమాదం జరుగుతుందని ముందే చెప్పిన ఈ నివేదికలను రేవంత్ ప్రభుత్వం దాచి పెట్టి కార్మికులతో పనులు చేయించిందని ఆరోపించారు. ఈ రెండు నివేదికలపై ప్రభుత్వం స్పష్టతను ఇవ్వడంతో పాటు హైకోర్టు న్యాయమూర్తి ఆధ్వర్యంలో దర్యాప్తు జరిపించాలని కెటిఆర్ డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్ పార్టీకి కర్రుకాల్చి వాత పెట్టారు

మొదటిపేజీ తరువాయి..
హామీలను కాంగ్రెస్ నెరవేర్చాలి. రైతులకు ఎకరాకు రూ.15 వేలు, యువతకు నిరుద్యోగ భృతి, ఆడబిడ్డలకు నెలకు రూ.2,500, దళితులకు రూ.12 లక్షలు, ఆడపిల్లలకు స్కూటీలు ఇస్తామని ఆ పార్టీ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతున్నాం. జీవో 317 కారణంగా ఇబ్బందులు పడుతున్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎన్నికైన ఇద్దరు ఎమ్మెల్సీలను కిషన్ రెడ్డి అభినందించారు.

## ఎమ్మెల్సీ అడగను

మొదటిపేజీ తరువాయి..
ఓడిపోయాయని, మూడు సార్లు ఎమ్మెల్యేగా ఉన్నానని ఆయన తెలిపారు. ఎమ్మెల్సీ పదవి కావాలని పదేపదే అడిగే గుణం తనది కాదని ఆయన తెలిపారు. గురువారం ఆయన ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ ఈ విషయంలో మీడియా మిత్రులు ఎవరూ కూడా ఎమ్మెల్సీ విషయంలో ఊహాగానాల వార్తలు రాయొద్దని ఆయన సూచించారు.2017 లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సభ ఏర్పాట్ల గురించి ఆయన దృష్టికి తీసుకెళ్లాలని, ఆరు నెలల నుంచి ఢిల్లీకి వెళ్లి రాహుల్‌కు చెప్పాలని అనుకుంటున్నట్లు ఆయన స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ సభ ఏర్పాట్లు, ఎలాంటి పరిస్థితుల్లో ఆ సభ ఏర్పాట్లు చేశానో రాహుల్‌కు స్వయంగా చెప్పాలని ఢిల్లీకి వెళుతున్నట్లు ఆయన వెల్లడించారు. ఢిల్లీకి వెళ్లిన తర్వాత రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ దొరికితే ఆయనతో మాట్లాడుతానని ఆయన స్పష్టం చేశారు.



printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త



తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

శుక్రవారం 7-3-2025



## ఎమ్మెల్సీ ఎన్నికలు.. రంగంలోకి రాములమ్మ

**ఎమ్మెల్సీ సీటు కోసం ఢిల్లీలో విజయశాంతి మంతనాలు**

**ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేను కలిసిన విజయశాంతి**



కూకట్ పల్లి మార్చి6 నీలగిరి వార్త

ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ సీటు కేటాయించాలని ఢిల్లీ పెద్దలను కోరిన విజయశాంతి పార్టీ కోసం తాను చేసిన త్యాగాలను పరిగణనలోకి తీసుకోవాలని కోరిన విజయశాంతి బీజేపీ నుండి బీఆర్ఎస్, బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్, కాంగ్రెస్ నుండి బీజేపీ, బీజేపీ నుండి గత ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీలో చేరిన విజయశాంతి. ఇటునుండి పయనం ఎటువైపు వేచి చూడాలి.

## తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీ చెంప చెల్లుమనిపించారు: కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



కూకట్ పల్లి మార్చి 6 నీలగిరి వార్త

తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు ప్రజల అభిప్రాయాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ వ్యతిరేక విధానాన్ని వెల్లడించాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. హైదరాబాదులో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాపై చేసిన ఆరోపణలకు ప్రజలే చెంప చెల్లుమనిపించారని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయలేదని జీవో 317 వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆయన అన్నారు. ఇప్పటికైనా జీవో 317 వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజా వ్యతిరేకత ఏ విధంగా ఉందో ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు చూస్తే అర్థమవుతుందని ఆయన అన్నారు. ఇకనైనా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం చొరవ చూపాలని లేకుంటే మునుముందు ఇలాంటి ఫలితాలే చూడవలసి వస్తుందని ఆయన హితవ్ పలికారు.

## ఎస్సీ వర్గీకరణను అడ్డుకుంటుంది మందకృష్ణ మాదిగ.. పిడమర్తి రవి సంచలన వ్యాఖ్యలు



కూకట్ పల్లి మార్చి 6 నీలగిరి వార్త

ఎస్సీ వర్గీకరణ ను అడ్డుకుంటుందే మందకృష్ణ మాదిగని ఎస్సీ వర్గీకరణ ఆగాలంటే జరగాలంటే మందకృష్ణ మాదిగ ట్యాంక్ బండ్ లో దూకాలని అట్లా దూకితే చట్టం కాకుండా ఆగిపోతుందని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి అన్నారు. ఈ సందర్భంగా ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు ఏ వ్యక్తి అయితే ఎస్సీ వర్గీకరణ ఉద్యమం ప్రారంభించారో ఆ వ్యక్తి ఇప్పుడు ఎస్సీ వర్గీకరణకు అడ్డుగా ఉన్నారని బిజెపికి దగ్గర కావడానికి ఇలాంటి కుట్రలు పన్నుతున్నారని ఆయన అన్నారు. బిజెపికి ఇచ్చిన మాట కోసం మందకృష్ణ మాదిగ వర్గీకరణ అడ్డుకోవడానికి వింత వింత ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన అన్నారు. చట్టబద్ధంగా పోతే ఎస్సీ వర్గీకరణ ఎప్పుడు జరిగేదని కానీ అలా కాకుండా మందకృష్ణ మాదిగ తన స్వలాభం కోసం మాదిగలను అడ్డం పెట్టుకుని నాటకాలు ఆడుతున్నాడని పిడమర్తి రవి అన్నారు. ఇప్పటికైనా ఎస్సీ వర్గీకరణ సజావుగా జరగాలంటే మందకృష్ణ మాదిగ ట్యాంక్ బండ్ లో దూకాలని అట్ల దూకితే వర్గీకరణ జరుగుతుందని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు.

## ఐఎన్ టియుసి అధ్యక్షుడిగా కర్క నాగరాజు నియామకం

**నియామక పత్రాన్ని అందజేసిన కూకట్ పల్లి ఇంచార్జ్ బండి రమేష్..**

కూకట్ పల్లి మార్చి 6 నీలగిరి వార్త



కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఐ ఎన్ టి యు సి అధ్యక్షులుగా కర్క నాగరాజు నియామకమయ్యారు. గురువారం మూసాపేట ప్రాంతానికి చెందిన హెచ్ ఏ ఎల్ పరిశ్రమలో కార్మికుడుగా పనిచేస్తున్న కర్క నాగరాజ్ కాంగ్రెస్ పార్టీ పట్ల వినయ విధేయతలతో ఎన్నో సంవత్సరాలుగా పార్టీకి సేవ అందిస్తూ వస్తున్నారు. ఆ సేవలను గమనించిన కూకట్ పల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ బండి రమేష్ అధ్యక్షులుగా కర్క నాగ రాజు కి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో పార్టీ కోసం కష్టపడే వారికి సముచిత న్యాయం జరుగుతుందని పార్టీ కోసం విశేష కృషి అందించిన నాగరాజుకు ఈ పదవి దక్కడం చాలా సంతోషకరమని మనమందు నాగరాజ్ అంచలంచలుగా ఎదగాలని పార్టీకి సేవ చేయాలని కోరుకుంటున్నాను అని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో బాలానగర్ ఫతేనగర్ రాజు కాలనీ గౌతమ్ నగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కంటి అద్దాలు పంపిణీ

**గిరిజన డిగ్రీ ,జూనియర్ ,హైస్కూల్ విద్యార్థినీలకు కళ్లద్దాలు అందించిన లయన్స్ క్లబ్**

**కంటిఅద్దాలను సద్వినియోగం చేసుకొని విద్యను కొనసాగించాలి**

**లయన్స్ క్లబ్ ద్వారా మరిన్ని కార్యక్రమాలు చేపడతాం**

**లయన్ సముద్రాల ధనంజయ లక్ష్మీల జన్మదినాలను పురస్కరించుకొని పంపిణీ**

**కళాశాల విద్యార్థుల సమక్షంలో సముద్రాల గౌతమ్ జన్మదిన వేడుకలు..**

**శుభాకాంక్షలు తెలియజేసిన విద్యార్థినీలు**

**గౌతమ్‌కు శుభాకాంక్షలు తెలియజేసి, దాతను అభినందించిన లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ**





దేవరకొండ నీలగిరి వార్త

కంటి సమస్య వల్ల విద్యకు ఆటంకం ఏర్పడవద్దని సమస్యను అధిగమించేందుకు విద్యార్థినిలకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం దేవరకొండ గిరిజన బాలికల గురుకుల (సి ఓ ఈ ) పాఠశాలలో గిరిజన డిగ్రీ బాలికల కళాశాల విద్యార్థినీలకు ఉచితంగా వంటి అద్దాలను అందించారు. ఈ సందర్భంగా లయన్ వస్కుల సత్యనారాయణ మాట్లాడుతూ లయన్ సముద్రాల ధనంజయ లక్ష్మి ల జన్మదిన సందర్భంగా అందజేస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని శుభ్రత అలవాట్లను పెంపొందించుకోవాలని తెలిపారు. పరీక్షల సమయం దగ్గర పడుతుండడంతో విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సముద్రాల ధనుంజయ లక్ష్మి, ప్రధాన కార్యదర్శి సముద్రాల ప్రభాకర్, వనం శ్రీనివాసు, సముద్రాల రాకేష్ , గార్లపాటి శాంతన్ ఆప్తమాలిస్టు హరి, ప్రిన్సిపాల్ కళ్యాణి , ఉపాధ్యాయులు అధ్యాపకులు విద్యార్థినీలు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ వినతిపత్రం

ముదిగొండ నీలగిరి వార్త మార్చి 6.

ముదిగొండ మండల కేంద్రంలో ప్రజలను వేధిస్తున్న కొన్ని ప్రధాన సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని భావించిన సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు, తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వినతిపత్రం అందజేశారు. ప్రజలకు అవసరమైన పలు కీలక వసతులు సక్రమంగా లేకపోవడంతో, వాటిని త్వరితగతిన పరిష్కరించాలని వారు కోరారు.





**ప్రధాన సమస్యలు:**

**పశువుల ఆసుపత్రి:**

ముదిగొండ మండల కేంద్రంలో ఉన్న పశువుల ఆసుపత్రి చాలా కాలంగా నిర్వహణ లోపించి, పూర్తిగా జీర్ణావస్థకు చేరుకుంది. రైతులు, పశుపాలకులు తమ పశువులకు సరైన వైద్యం అందించలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం తక్షణమే ఆసుపత్రిని పునర్నిర్మించి, సక్రమంగా పని చేయించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

గ్రంథాలయం పరిస్థితి:

ముదిగొండలో ఉన్న గ్రంథాలయం పూర్తిగా నాశనమవుతున్న పరిస్థితిలో ఉంది. విద్యార్థులు, యువకులు నిత్యం పుస్తకాలు, పత్రికలు చదవడానికి అక్కడికి వస్తుంటారు. అయితే, భవనం శిథిలావస్థలో ఉండటంతో, పెచ్చులు ఊడి పడిపోతున్నాయి. ఇది విద్యార్థుల ప్రాణాలకు ప్రమాదకరంగా మారుతోంది. అందుకే, గ్రంథాలయాన్ని మరమ్మతులు చేసి, అందుబాటులోకి తేవాలని వారు విజ్ఞప్తి చేశారు.

**ముదిగొండ చెరువు అభివృద్ధి:**

ముదిగొండలో ఉన్న చెరువును ఖమ్మం ట్యాంక్ బండ్ తరహాలో అభివృద్ధి చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్, పార్క్ వంటివి ఏర్పాటు చేస్తే, ప్రజలకు విశ్రాంతి ప్రదేశంగా ఉపయోగపడుతుందని తెలిపారు.. రోడ్డు %డ% డ్రైనేజీ సమస్య: ముదిగొండ టు సువర్ణపురం రహదారి పూర్తిగా దెబ్బతిన్నది. రహదారి మరమ్మతులు చేయడం అత్యవసరమని వారు తెలిపారు. అలాగే, డ్రైనేజీ సౌకర్యం లేకపోవడం వల్ల వర్షాకాలంలో చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వీటి నిర్మాణానికి ప్రభుత్వం నిధులు కేటాయించి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ వినతిపత్రాన్ని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎం. ఉమాశంకర్, వాసంశెట్టి శ్రీనివాసరావు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కు అందజేశారు. ప్రధాన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ప్రజలకు మౌలిక వసతులు అందుబాటులోకి రావాలన్నదే తమ లక్ష్యమని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు పేర్కొన్నారు.

## నాలుగు లైన్ల రహదారి అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖామాత్యులు భట్టి విక్రమార్క మల్లు**

**రెండు లైన్ల రహదారిని నాలుగు లైన్ల రహదారిగా విస్తరణ**

ఖమ్మంనీలగిరి వార్త బ్యూరో , మార్చి -06

ముదిగొండ నుంచి వల్లభి వరకు నాలుగు లైన్ల రహదారి అభివృద్ధి పనులకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి గురువారం శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ ముదిగొండ పట్టణ పరిధిలో ముదిగొండ నుంచి వల్లభి వరకు 5 కిలో మీటర్ల మేరకు ప్రస్తుతం ఉన్న రెండు లైన్ల రహదారిని 28 కోట్ల రూపాయల ప్లాన్ నిధుల అంచనా వ్యయంతో నాలుగు లైన్ల రహదారిగా విస్తరించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఈ నిధులతో రహదారి విస్తరణతో పాటు డ్రైనేజి, ఫుట్ పాత్ నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. రాష్ట్ర గిడ్డింగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రోడ్లు, భవనాలు శాఖ ఎస్ఇ హేమలత, ఇఇ యుగంధర్ రావు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్ఎఫ్ అబ్దుల్ కలామ్ ఒలంపియాడ్ ఫలితాలను విడుదల చేసిన మంత్రి కొండా సురేఖ

**ఎస్ఆర్ఎఫ్ సేవలను కొనియాడిన మంత్రి.**




వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఎస్ఆర్ఎఫ్ అబ్దుల్ కలామ్ ఒలేంపియాడ్ ఫలితాలను మంత్రి కొండా సురేఖ హైదరాబాదులోని మంత్రి నివాసంలో ఫలితాలను వెల్లడించారు. ఫలితాలను వెల్లడించిన మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా ఎస్ఆర్ఎఫ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తుమ్మ అమరేష్ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు చేస్తున్న ప్రయత్నం చాలా గొప్పదని, ఈ సందర్భంగా విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులకు ఒలంపియాడ్ పరీక్షలు భవిష్యత్తు పరీక్షలకు కొలమానంగా పనిచేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో పోపా రాష్ట్ర అధ్యక్షులు శామంతుల శ్రీనివాస్, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం హనుమకొండ జిల్లా మీడియా కోఆర్డినేటర్ పులికంటి రాజేందర్, ఎస్ఆర్ఎఫ్ సెక్రటరీ తోట రాజు పాల్గొన్నారు.

# కామారెడ్డి జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ మరియు కామారెడ్డి బ్లడ్ డోనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

కామారెడ్డి జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ మరియు కామారెడ్డి బ్లడ్ డోనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి లో అత్యవసరంగా బ్లడ్ అవసరం ఉన్నందున రక్త దాన శిబిరం ఏర్పాటు చేసి 50 యూనిట్ల బ్లడ్ ఇవ్వడము జరిగినది ఈ కార్యక్రమంలో సహకరించిన కామారెడ్డి బ్లడ్ డోనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కిరణ్ గారిని మరియు వారి సభ్యులను జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు చైర్మన్ రాజన్న గారు మరియు సెక్రటరీ రఘుకుమార్ వారిని అభినందిస్తూ మన కామారెడ్డిలో బ్లడ్ లేక ఎవరికీ ప్రాణహాని కాకూడదని అందుకు మీరందరూ సహకరిస్తూ మరియు కామారెడ్డి జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులుగా యువత ముందుకు వచ్చి సభ్యత్వాన్ని స్వీకరించాలని కోరుతూ ఈరోజు కొత్తగా పదిమంది చేరిన సభ్యులను ప్రత్యేకంగా పేరుపేరునా అభినందించారు ఈ కార్యక్రమంలో జిల్లా చైర్మన్ ఎం రాజన్న సెక్రటరీ రఘుకుమార్ కామారెడ్డి బ్లేడ్ డోనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కిరణ్ ఆర్గనైజర్లు శివ, పుట్ట చంద్రశేఖర్, విలాస్, శ్రీకాంత్, రాజు, రవి, మహి పటేల్, కుమార్, సాయి వైద్య అధికారి మరియు వారి సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా పద్మశాలి సంఘం కార్యదర్శిగా పున్న శ్రీనివాస్ నియామకం

## నియమకానికి సహకరించిన జిల్లా పద్మశాలి సంఘానికి కృతజ్ఞతలు



దేవరకొండ నీలగిరి వార్త

నలగొండ జిల్లా పద్మశాలి సంఘం కార్యదర్శిగా దేవరకొండ పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్ పున్న శ్రీనివాస్ ను నియామకం చేసినట్లు జిల్లా అధ్యక్షుడు పొట్ట బత్తుల సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు దేవరకొండ పట్టణానికి రెండుసార్లు మాజీ కౌన్సిలర్ పనిచేశారని, తన భార్య పున్న అమరావతి మాజీ కో ఆప్షన్ సభ్యురాలుగా కొనసాగిందని ప్రజా ప్రతినిధిగా కొనసాగుతూ ప్రజల ఆదరభిమానాలు చూరగొన్నారని భవిష్యత్తులో మరిన్ని పదవులు అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నట్లు ఆయన తెలిపారు. తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడు కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

# ఎస్పీ కార్యాలయంలో నెలవారి నేర సమీక్ష కార్యక్రమం





కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

జిల్లా ఎస్పీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన నెలవారి నేర సమీక్ష సమావేశం నందు కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ కు చెందిన విజయ్ మరియు నవీన్ కానిస్టేబుల్ లకు ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు ప్రశంసా పత్రాలను జిల్లా ఎస్పీ అందజేయడం జరిగింది.

# జిల్లా కేంద్రంలో షీ టీం, సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:




కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సిఎస్ఐ గ్రౌండ్ లో వాహనాల సంతలో గురువారం పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ సింధు శర్మ ఆదేశాల మేరకు షీ టీం, సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. సైబర్ నేరాల పట్ల టోల్ ఫ్రీ నెంబర్ 1930,108,100,181 టోల్ ఫ్రీ నెంబర్లను వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు. ప్రతి మహిళ తమ ఫోన్ లో టి- సేఫ్ ఆప్ ను డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. ఈ యాప్ మహిళలకు చాలా అవసరమైనదని కళాబృందం పోలీసులు తెలిపారు.

# భక్తుడి కోరికలను అనుగ్రహించిన బోరంచ గ్రామ నల్ల పోచమ్మ తల్లి

- కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మొక్కు చెల్లించుకుంటానన్నా దాసోజు బొట్టు శ్రీనివాస్ చారి
- అమ్మవారికి మూడున్నర తులాల ముక్కు పోగు మొక్కు సమర్పణ..
- బోరంచ అమ్మవారిని దర్శించుకున్న మంత్రి దామోదర్ నరసింహ మరియు ఎంపీ సురేష్ షెట్కార్
- సొంత ఊరు పాతూరులో అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే బోరంచ గ్రామ నల్ల పోచమ్మకు మూడున్నర తులాలు బంగారు ముక్కు పోగు సమర్పించిన కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన భక్తుడు దాసోజు బొట్టు శ్రీనివాస్ చారి. ఈ సందర్భంగా దాసోజు బొట్టు శ్రీనివాస్ చారి మాట్లాడారు సంగారెడ్డి జిల్లా మానూరు మండలంలోని బోరంచ గ్రామ నల్ల పోచమ్మకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మూడున్నర తులాల బంగారం ముక్కు పోగు సమర్పిస్తానని మొక్కుకున్నానని ఆ మొక్కిన ప్రకారం



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం జరిగిందని ఈనెల 2 వ తేదీన నల్ల పోచమ్మ అమ్మవారి విగ్రహం ప్రతిష్టాపన చేసుకోవడం జరిగిందని తెలిపారు, కోరిన కోరికలు ఇచ్చే కొంగు బంగారం నల్ల పోచమ్మన్నారు. కొన్ని సందర్భాలలో ఉదాహరణకు నేనే



అన్నారు. గత 15 సంవత్సరాల క్రితం నాకు యాక్సిడెంట్ గాక అసలు నేను ప్రాణాలతోటి ఉంటానో ఉండనో అనుకున్న సందర్భంలో అప్పుడున్న మంత్రి మహమ్మద్ షబ్బీర్ అలీ, నాకు యాక్సిడెంట్ అయిన విషయం తెలుసుకొని నాకు మంచి డాక్టర్స్ వైద్యం చేయించడం జరిగిందని, అదే సమయంలో నేను నల్ల పోచమ్మకు నా మనస్సులో అమ్మవారిని కోరుకున్నానని. నేను మళ్ళీ ప్రాణాలతో బయటపడితే అమ్మవారికి మొక్కుకున్నటువంటి ముక్కు పోగు చేయించడం జరిగిందని తెలిపారు, అమ్మ వారి విగ్రహా ప్రతిష్టాపన చేయడం జరిగిందని, ఈ కార్యక్రమానికి జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కర్ హాజరు కావడం జరిగిందని అన్నారు. నల్ల పోచమ్మ ఆలయాన్ని ఎండోమెంట్స్ కావాలని మొక్కడం జరిగిందని ఆ మొక్కు కూడా నెరవేరిందని, నల్ల పోచమ్మ దేవాలయం ఎండోమెంట్స్ కూడా కావడం జరిగిందని అన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి విజయం సందర్భంగా బిజెపి పట్టణ ఆధ్వర్యంలో సంబరాలు



## ప్రతాప రామకృష్ణ బీజేపీ పట్టణ శాఖ సారధ్యంలో

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ పట్టణంలో అంజిరెడ్డి పట్టభద్రుల ఎమ్మెల్సీ విజయం సందర్భంగా బిజెపి పట్టణ ఆధ్వర్యంలో ప్రతాప రామకృష్ణ సారధ్యంలో బిజెపి పార్టీ తరఫున పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకోవడం జరిగింది ఈ సందర్భంగా టపాసులు కాల్చి ప్రజలకు స్వీట్లు పంచిపెట్టి వేడుకలు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ ప్రజల మనసులు తెలుసుకొని పట్ట బద్రులు పెద్ద ఎత్తున బిజెపికి మద్దతు తెలిపి చిన్నమైల్ అంజిరెడ్డిని గెలుపు ఇవ్వడం రానున్న మున్సిపల్ ఎన్నిక కావచ్చు రాష్ట్ర ఎన్నికలు కావచ్చు బిజెపి జెండా ఎగర వేయడం ఖాయమని తెలియజేశారు ఈ ప్రక్క రాష్ట్రం లో మాదిరిగా ముందు ఎమ్మెల్సీ ల విజయం తొని బోని కొట్టి రాష్ట అధికారం చేపట్టిన టిడిపి లాగే రానున్న ఎన్నికలలో బిజెపి గెలుపు ఖాయం అని అన్నారు ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ మోడీ పవర్ దేశం మొత్తం నడుస్తుండగా తెలంగాణ రాష్ట్రంలో పట్టభద్రుల బాధ్యతగా ఎమ్మెల్సీ మంచి సేవ భావం కలిగిన ఎస్ ఆర్ ఫౌండర్ అధినేత అంజిరెడ్డి గారిని గెలిపించడం బిజెపి గెలుపు పరంపరకు నిలువుటద్దం



రాష్ట్రం లో ఎన్నిక ఏదైనా బిజెపి గెలవడం ఖాయమని సంకేతం ఇవ్వడం జరిగిందిఅని అన్నారు ఈ ఎన్నికల కోసం బండి సంజయ్ ఎన్నికల ప్రారంభం అయిన రోజు నుండి కరీంనగర్ లోనే ఉండుకుంటు మా అందర్నీ మరియు అంజిరెడ్డికి దిశానిర్దేశం చేసుకుంటూ ఈ గెలుపుకు బాటలు వేయడం జరుగింది అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్ అద్వకేట్ రాజ్ కుమార్ పిన్నింటి హన్మండ్లు వాసం మల్లేశం యాదవ్ గుడిసె మనోజ్ జవ్వాజి శేఖర్ సగ్గు రాహుల్ వివేక్ రెడ్డి నేరెళ్ల సాయి బిల్లా కృష్ణహరి బుర్ర మనీష్ తడుక రాజు అన్నం నర్సయ్య, గొట్టం వెంకటేష్ యశ్వంత్ రూరల్ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ బూత్ స్థాయి నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగిందీ.

# ఎల్లారెడ్డి ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మూడు కుటుంబాలకు డబ్బులు, ఆహార వస్తువుల సహాయం అందజేత





కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశాల మూడు కుటుంబాలను పరామర్శించి ఒక్కొక్క కుటుంబానికి 4 వేల రూపాయలు ,30 కిలోల బియ్యం అందించిన ఈసన్నపల్లి గ్రామ మాజీ సర్పంచ్ కందూరి బాలమని లింబాద్రి ఈ సందర్భంగా ఈసన్నపల్లి గ్రామ మాజీ సర్పంచ్ బాలమని లింబద్రి మాట్లాడారు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశాల మేరకు ధరణి నర్సింలు కుటుంబాన్ని పరామర్శించి 4 వేల రూపాయలు 30 కిలోల బియ్యం అందించడం జరిగింది తెలిపారు. సిద్ధం బైరయ్య కుటుంబాన్ని పరామర్శించి 4 వేల రూపాయలు 30 కిలోల బియ్యాన్ని అందించడం జరిగిందని, బొంపల్లి సంతోష్ కుటుంబాన్ని పరామర్శించి 4 వేల రూపాయలు 30 కిలోల బియ్యాన్ని అందించడం జరిగిందని చనిపోయిన విధానాన్ని ఫోన్లో ఎమ్మెల్యే తో మాట్లాడి చెప్పడం జరిగిందని వెంటనే వారి కుటుంబానికి ఆర్థిక సహాయం చేయాలని చెప్పారని, ధరణి నర్సింలు అప్పుల బాధతో మృతి చెందిన విషయం ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని. ఈ విషయం బ్యాంకు మేనేజర్ తో ఎమ్మెల్యే స్వయంగా మాట్లాడి వారి కుటుంబానికి న్యాయం చేద్దామని అన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొక్కొండ రాజేందర్. ధరణి మల్లయ్య, రెడ్డి మహిపాల్,ధరణి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# వాహన యాజమానులు సరైనపత్రాలు కలిగి ఉండాలి

## సరైన ధ్రువ పత్రాలు కలిగి ఉండాలని జిల్లా రవాణా శాఖ అధికారి వి.లక్ష్మణ్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా రోడ్లపై తిరుగుతున్న ఆయా రకాల వాహనాలకు సంబంధించి వాహన యాజమానులు సరైన ధ్రువ పత్రాలు కలిగి ఉండాలని జిల్లా రవాణా శాఖ అధికారి వి.లక్ష్మణ్ సూచించారు. గురువారం వేములవాడ పట్టణంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జి వంశీధర్ తో డిటీఓ ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో ట్రాక్టర్ యూనియన్ సంఘ సభ్యులకు కౌన్సిలింగ్ నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కౌన్సిలింగ్ లో భాగంగా సుమారు 170 ట్రాక్టర్లకు సంబంధించిన వాహన యజమానులతో మాట్లాడినట్లు తెలిపారు. రోడ్డుపై తిరిగే అన్ని రకాల ట్రాక్టర్లకు సరైన ధ్రువపత్రాలు కలిగి ఉండాలని ముఖ్యంగా డ్రైవర్లు లైసెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలని సూచించినట్లు తెలిపారు. అట్లాగే కొంతమంది ట్రాక్టర్ యజమానులు వ్యవసాయ ఆధారిత ట్రాక్టర్లను నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తరలింపునకు వాడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఇది



చట్టరీత్యా నేరమని ఇలా చేసి ఎవరైనా పట్టుబడితే అలాంటి వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఉచిత దంత వైద్య శిబిరం

## డెంటిస్ట్ డే సందర్భంగా విద్యార్థులకు దంత పరీక్షలు





కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

ఇండియన్ డెంటల్ అసోసియేషన్ కామారెడ్డి శాఖ వారి ఆధ్వర్యంలో డెంటిస్ట్ డే సందర్భంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఓరియంటల్ పాఠశాలలో 10 మంది దంత డాక్టర్ల బృందం ఆధ్వర్యంలో పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు దంతాల పరీక్షలు నిర్వహించారు. వైద్య పరీక్షల అనంతరం మందులు అవసరం ఉన్న విద్యార్థిని, విద్యార్థులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ దంత వైద్య శిబిరంలో డాక్టర్ నిమ్మ అభిషేక్ రెడ్డి, డాక్టర్ కవిత, డాక్టర్ యండి సాజిద్, డాక్టర్ యండి సారా, డాక్టర్ నిమ్మ క్రాంతి, డాక్టర్ నాగరాజ్ యెల్లా, డాక్టర్ శ్రావణ్, డాక్టర్ రాకేష్, డాక్టర్ ప్రవీణ్ కుమార్, డాక్టర్ మౌనిక మరియు పాఠశాల ప్రిన్సిపాల్ పి. మురళి రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గెరిగంటి లక్ష్మీనారాయణ మరియు పాఠశాల టీచర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న 14 రోజుల హుండీ ఆదాయం





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రూ. 2కోట్ల,31లక్ష,65,వెయిల,333 లు.
బంగారం:201 గ్రాములు.
వెండి:16కిలోల 200 గ్రాములు హుండీ లెక్కింపు నందు కార్యనిర్వహణాధికారి వినోద్ రెడ్డి ఏసీ కార్యాలయ పరిశీలకులు ఏఈఓ లు పర్యవేక్షకులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.
ఎస్పీఎఫ్ మరియు హోమ్ గార్డు సిబ్బంది భద్రతా ఏర్పాట్లు చూసారు. ఇట్టి హుండీ కౌంటింగ్ నందు శ్రీ శివ రామకృష్ణ భజన మండలి సేవా పాల్గొన్నారు.

# దేవరకొండ ఆర్టీసీ డిపోలో పవర్ ప్రోగ్రాం విజయవంతం



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ ఆర్టీసీ డిపోలో డ్రైవర్లు, కండక్టర్లు, అద్దె బస్సు డ్రైవర్లకు, సూపర్వైజర్లు, కంట్రోలర్ లకు యాజమాన్యం ఆదేశానుసారం పవర్ ప్రోగ్రాం గురువారం విజయవంతంగా పూర్తయిందని డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు తెలిపారు. గత పది రోజులుగా సిబ్బందికి ప్రయాణికుల పట్ల నడుచుకోవాల్సిన పద్ధతులు, విధివిధానాలపై పవర్ ట్రైనింగ్ ప్రోగ్రాంలో భాగంగా శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రయాణికులతో విసుక్కోకుండా మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని, ఓర్పు, సహనం, ఆత్మవిశ్వాసం, నిజాయితీతో విధులు నిర్వహించే విధంగా పూర్తిస్థాయిలో శిక్షణ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ప్రయాణికులకు మెరుగైన సేవలు అందిస్తూ సంస్థ పురోభివృద్ధికి తోడ్పాటునందించాలని సిబ్బందికి పలు సూచనలు చేశారు. విజయవంతంగా శిక్షణ పూర్తి చేసినందుకు డిపో మేనేజర్ రమేష్ బాబును ఆర్టీసీ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు, స్టేషన్ మేనేజర్ దీప్ లాల్, నారాయణ మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఆపదమిత్ర వాలింటీర్లకు కలెక్టర్, ఖమ్మం ఆద్వర్యంలో శిక్షణా కార్యక్రమం






ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో మార్చి 6

ప్రారంభోత్సవం జరిగినది. ఈ కార్యక్రమంలో వరదలు, ముంపులు మరియు పెనుప్రమాదాలు ఎవైనా సంభవించినప్పుడు ఆపదలో ఆదుకోవడానికి ఆపదమిత్రలుగా తీసుకోవటం జరిగినది. శిక్షణాకార్యక్రమంను శ్రీయుత జిల్లా కలెక్టర్, ఖమ్మం గారి ఆదేశానుసారంనిర్వహించటం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్, పోలీస్, ఫిషరీష్ మరియు విపత్కర సమయాలలో ఆదుకొనే సంబదిత లైన్ డిపార్ట్మెంట్లు వారి వారి శిక్షణా కార్యక్రమాలను వాలింటీర్లకు చెప్పటం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, ఖమ్మం , జాయింట్ డైరెక్టర్, యానిమల్ హజ్బండరి ఖమ్మం , జిల్లా ప్రణాళికాధికారి, ఖమ్మం గారు, మిషన్ భగీరథ అధికారి మొదలగు జిల్లా అధికారులు హాజరు అవ్వడం జరిగినది.

# బిజెపి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు




వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

అంతర్జాతీయ మహిళల దినోత్సవం సందర్భంగా వరంగల్ జిల్లా మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు కాసు శిల్ప ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయం ధర్మారం నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సంబరాలు జరుపుకోవడం జరిగింది . ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవి కుమార్ , కార్పొరేటర్ గందకల్పన , డాక్టర్ గైనకాలజిస్ట్ కూరపాటి రాధిక , డాక్టర్ సైకియాట్రిస్ట్ డాక్టర్ రాధిక , అవయవదానానికి స్ఫూర్తిగా నిలబడినటువంటి మల్లారెడ్డి భారతీయ జనతా పార్టీలో కొన్ని సంవత్సరాలుగా పార్టీకి సేవలు అందిస్తున్న సీనియర్ నాయకురాలు తక్కలపల్లి శ్రీదేవి , మంజులా రెడ్డి , కృష్ణవేణి , మాజీ మహిళా మోర్చా అధ్యక్షురాలు బండారి కళ్యాణి గారు భారతీయ జనతా పార్టీ మహిళ కార్యకర్తలు, మహిళా మణులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# ఎంపీ వద్దిరాజు మాజీ మంత్రి తన్నీరుతో కలిసి నూతన వధూవరులకు ఆశీస్సులు

ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో మార్చి 6



రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావుతో కలిసి నూతన వధూవరులు రన్విట్-శ్రియలను ఆశీర్వదించారు. ఎర్రా శ్రీనివాస్ రెడ్డి-అనితారెడ్డి దంపతుల కూతురు శ్రియతో బొమ్మినేని భాస్కర్ రెడ్డి-వైశాలిరెడ్డి దంపతుల కుమారుడు రన్విట్ తో గురువారం హైదరాబాద్ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ అన్వయ కన్వెన్షన్ హాలులో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావుతో కలిసి అక్షింతలు వేసి నూతన వధూవరులు రన్విట్-శ్రియలను ఆశీర్వదించారు. వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# టోకెన్ సమ్మెలో కార్మికులు ఎవరు పాల్గొనడం లేదు

## ఆర్ ఎఫ్ సి ఎల్ కాంట్రాక్టు కార్మిక సంఘం అధ్యక్షులు నెల కంటి రాము

నిలగిరి వార్త , పెద్దపల్లి జిల్లా ప్రతినిధి :మార్చ్ 6:



యూనియన్ నాయకుడిచ్చిన పిలుపును ఆర్ ఎఫ్ సి ఎల్ కార్మికులు వ్యతిరేకిస్తూ టోకెన్ సమ్మెలో కార్మికులు ఎవరు పాల్గొనడం లేదు అని ఆర్ ఎఫ్ సి ఎల్ కార్మికులు, ఆర్ ఎఫ్ సి ఎల్ కాంట్రాక్టు కార్మిక సంఘం అధ్యక్షులు నెలకంటి రాము అన్నారు. ఈ సందర్భంగా కార్మికులు, ఆర్ ఎఫ్ సి ఎల్ కాంట్రాక్టు కార్మిక సంఘం అధ్యక్షులు నెలకంటి రాము మాట్లాడుతూ రామగుండం శాసనసభ్యులు ఆర్ ఎఫ్ ఎల్ కాంట్రాక్టు కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆర్ఎఫ్ఎల్ కార్మిక సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని వారి పట్ల పూర్తి విశ్వాసం ఉందని అన్నారు. అంబటి నరేష్ అనే వ్యక్తి యొక్క స్వలాభం కోసం ఉనికిని చాటుకోవడం కోసం ప్రతిపక్షాలతో కుమ్మక్కై ఆడుతున్న నాటకాలు ఇప్పటికే ఈ నాయకుని నమ్ముకొని కార్మికులంతా మోసపోయారని వ్యక్తి ఇచ్చినటువంటి టోకెన్ సమ్మెను ఇక్కడి కార్మికులు ఎవరు కూడా పట్టించుకోవడం లేదు పరిగణలోకి కూడా తీసుకోవడం లేదని కార్మి కుల పక్షాన కార్మిక సమ స్యల పైన అవగాహన ఉన్నటువంటి వ్యక్తి రామగుండం శాసన సభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ పై పూర్తి విశ్వాసంతో ఆర్ ఎఫ్ సి ఎల్ కార్మికులంతా ఉన్నారు అని ఆర్ ఎఫ్ సి ఎల్ కార్మికులు ఆర్ ఎఫ్ సి ఎల్ కాంట్రాక్టు కార్మిక సంఘం అధ్యక్షులు నెల కంటి రాము అన్నారు.

# ఎన్ హెచ్ఎం డీఈవోలకు జీవో నెంబర్ 60 ప్రకారం జీతం 22 వేల 750లు చెల్లించాలి

## ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు ఎం నరసింహ, రామ రాజేష్ ఖన్నా డిమాండ్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



నేషనల్ హెల్త్ మిషన్ లో ఆల్ డేటా ఎంట్రీ ఆపరేటర్స్ గా పని చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు అతి తక్కువ జీతాలు చెల్లించటం అన్యాయమని, డిగ్రీలు పాసై ఉద్యోగ అర్హత పొంది డిస్టిక్ సెలక్షన్ కమిటీ ద్వారా ఎన్నిక అయినటువంటి డేటా ఎంట్రీ ఆపరేటర్లకు జీవో నెంబర్ 60 ప్రకారం రూపాయల 22750/- జీతం రావలసి ఉండగా వారికి కేవలం 15 వేల జీతం మాత్రమే చెల్లించటం ఎన్ హెచ్ ఎం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ విమర్శించారు. నేడు ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటియుసి) ఆధ్వర్యంలో డేటా ఎంట్రీ ఆపరేటర్ల ధర్నా కోఠి లోని ఎన్ హెచ్ ఎం డైరెక్టర్ కార్యాలయం ముందు జరిగింది. ఈ సందర్భంగా రామ రాజేష్ ఖన్నా మాట్లాడుతూ పి.హెచ్.సి.లో ఉదయం నుండి సాయంత్రం వరకు ఉండి అన్ని ఆన్లైన్ల వర్కులను చేయటం జరుగుతుందని గత అనేక సంవత్సరాలుగా ఉద్యోగాలు నిర్వహిస్తున్న గతంలో జీవో నెంబర్ 510లో గత ప్రభుత్వం అన్యాయం చేసింది అని ప్రస్తుత ప్రభుత్వమైన కనీస వేతనాల జీవో అయినటువంటి 60 ని అమలు చేసి ఉద్యోగులకు న్యాయం చేయాలని వారు తెలియజేశారు. ఈ స్కీములో కొద్ది మంది ఉద్యోగులకు గతంలో అన్యాయం జరిగింది అని అనేక సందర్భాలలో అధికారులకు విజ్ఞప్తులు చేస్తున్నప్పటికీ వారి జీతాల పెంపుదలకు చర్యలు తీసుకోకపోవడం అన్యాయమని ఉన్నత విద్య చదివినటువంటి డీఈవోలు కేవలం 15 వేల రూపాయలకు ఉద్యోగం చేయడం ఎంతవరకు సమంజసం అధికారులే ఆలోచించాలి అని వారు పేర్కొన్నారు. అనంతరం యూనియన్ ప్రతినిధులు నేషనల్ హెల్త్ మిషన్ డైరెక్టర్ ఆర్.వీ.కర్ణన్ ని కలిసి ఉద్యోగుల సమస్యలపై విచారించి వీరి జీతాల పెంపుదలకు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా వారిని కోరడం జరిగింది. ఈ సందర్భంగా డైరెక్టర్ ఆర్.వి కర్ణన్ స్పందిస్తూ... జీవో నెంబర్ 60 ప్రకారం జీతం ఇచ్చే విధంగా ప్రభుత్వానికి ఫైల్ పంపిస్తానని యూనియన్ ప్రతినిధులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సారంగుల బాలసుబ్రమణ్యం, డాటా ఎంట్రీ ఆపరేటర్లు రాష్ట్ర నాయకులు బత్తుల రాఘవేంద్ర, అఖిల్ గౌడ్, వంగ స్వాతి, ప్రవీణ్, శ్రీదేవి, సౌజన్య, శ్రీకాంత్, ఇమ్రాన్, సౌమిత్రి, ప్రవీణ, సిద్దు, గౌతమి, సునీత, నాగార్జున, రాజశేఖర్, అనిత కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులను వేధిస్తున్న తాసిల్దార్‌ను వెంటనే తొలగించాలి



## జిల్లా అధికారులకు వినతి పత్రం అందజేత అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దమళ్ల సత్యం

ఖమ్మం నీలగిరి వార్తా బ్యూరోమార్చి 6

అంబేద్కర్ యువజన సంఘం, తుడుందెబ్బ ఆధ్వర్యంలో సింగరేణి మండల రెవెన్యూ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులను తాసిల్దార్ వేధింపులకు గురిచేస్తున్న విషయాన్ని ఎస్సీ, ఎస్టీ సంఘాలు ఖమ్మం డిఆర్ఓ ని, ఎస్సీ అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు కస్తాల సత్య నారాయణ ని కలిసి వినతి పత్రం అందించారు. ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులను వేధిస్తున్న తహసీల్దార్ పై వెంటనే చర్యలు తీసుకోని శాశ్వతంగా వారిని విధుల నుండి తొలగించాలని ఎస్సీ, ఎస్టీ సంఘాలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దమళ్ళ సత్యం, యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆదర్ల రాములు, తుడుం దెబ్బ జిల్లా నాయకులు తాటి పాపారావు, అంబేద్కర్ యూత్ జిల్లా అధ్యక్షులు డి.అశోక్, పాయం వెంకటేశ్వర్లు, ఎమ్.నగేష్ జి.కార్తీక్ తదితరులున్నారు.

# వైద్య ఆరోగ్య శాఖలో ఫార్మసిస్ట్‌ల పాత్ర కీలకం




## స్టేట్ ప్రెసిడెంట్ బత్తిని సుదర్శన్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

గురువారం తెలంగాణ గవర్నమెంట్ ఫార్మసిస్ట్స్ అసోసియేషన్ వరంగల్, హన్మకొండ జిల్లాల సమీక్షా సమావేశం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాది కారి కార్యాలయ లో వరంగల్, హన్మకొండ జిల్లా ల కార్యదర్శులు యం అవినాష్,గోపు సతీష్ గారల అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశం లో ఫార్మసిస్ట్స్ ముఖ్య మైన సమస్యల పరిష్కారము కొరకు కృషి చేయాలని స్టేట్ ప్రెసిడెంట్ బత్తిని సుదర్శన్ గౌడ్ దృష్టి కి తీసుకొని వెళ్లడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అథితిగా విచ్చేసిన స్టేట్ ప్రెసిడెంట్ బత్తిని సుదర్శన్ గౌడ్ మాట్లాడుచూ వరంగల్, హన్మకొండ జిల్లా ల్లో ఫార్మసిస్ట్స్ ఎదురుకుంటున్న అన్నీ సమస్యలు పరిస్కరించ డానికి అధికారులతో మాట్లాడి పరిష్కారం చేయుటకు కృషి చేస్తామని హామీ ఇచ్చి నారు.

వైద్య ఆరోగ్య శాఖ లో ఫార్మసిస్ట్స్ పాత్ర చాలా కీలకమైనదని, పేషంట్ కు వైద్యునికి మధ్య వారధి లాంటి వారని కొనియాడారు. రాష్ట్ర ఫార్మసిస్ట్ ల అన్నీ సమస్యలు పరిష్కారం కొరకు త్వరలోనే రాష్ట్ర ఉన్నతాధికారులను, హెల్త్ మినిస్టర్ గారితో కూడా మాట్లాడి అన్ని సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చినారు. తెలంగాణ రాష్ట్రం లో రాబోవు రోజుల్లో ఫార్మసిస్ట్ లకు మంచి భవిష్యత్ ఉంటుందని తెలిపారు. ఫార్మసీ ఆఫీసర్ జీ ఓ వచ్చిన వెంటనే టీ జీ పి ఏ ఆధ్వర్యంలో త్వరలో నే అన్ని జిల్లా ల ఫార్మసిస్ట్ లతో హైదరాబాద్ లోని రవీంద్ర భారతి లో చాలా పెద్ద ప్రోగ్రాం ఏర్పాటు చేయబోవు చున్నామని అట్టి ప్రోగ్రాం కు హెల్త్ మినిస్టర్, ఇతర మంత్రులు, ప్రిన్సిపల్ సెక్రటరీ, కమీషనర్ ఆఫ్ హెల్త్, డి హెచ్, డి యం ఇ, వైద్య విధాన పరిషద్ కమిషనర్, యం డి, టీ జీ యం యస్ ఐ డి సి మరియు ఇతర ఉన్నాతాదికారులను ఆహ్వానించాలని అనుకుంటున్నామని అట్టి సమావేశం లో నేరుగా మన సమస్యలు అన్నింటిని తెలియజేయడం వల్ల అన్ని సమస్యలు అక్కడి కక్కడే పరిష్కారం అయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఈ సమావేశం లో వరంగల్, హన్మకొండ జిల్లాల ఫార్మసిస్ట్స్ ,వి.రాజేందర్,విజయ లక్ష్మి, రత్న ప్రభ,అరుణా కుమారి,సంతోష్,జ్యోతి,సృజన, స్వరూప రాణి,సరళా రాణి,అన్వేష్,సతీష్,అనిత,విజేత,రంగారావు,అనూష,లీలా రాణి,జ్యోష్ణ,జ్యోతి, అనిత,అనిల్,రాజేశ్వరి మిగితా ఫార్మసిస్ట్స్ అందరూ పాల్గొన్నారు.

# ఉపవాస దీక్షలో పాల్గొన్న ఎంఐఎం నాయకులు :అబ్దుల్ రజాక్



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

ఐదో రోజు రంజాన్ ఉపవాస దీక్ష మైనారిటీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల విద్యార్థులుతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎల్లారెడ్డి ఎంఐఎం పార్టీ అధ్యక్షులు అబ్దుల్ రజాక్ . ఈ సందర్భంగా అబ్దుల్ రజాక్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి మైనారిటీ రెసిడెన్సి కళాశాల పేరు తేవాలని రాష్ట్ర ప్రభుత్వం కళాశాలలో విద్యార్థులకు సౌకర్యార్థం అందిస్తున్న అన్ని సౌకర్యాలను వినియోగించుకోవాలని కష్టపడి చదివి మైనారిటీ సమాజానికి మరియు సొసైటీ కి మంచి పేరు తేవాలని కోరడం జరిగింది.

# ఢిల్లీ సీఎం రేఖ గుప్తాను అభినందించిన ఉప్పల శ్రీనివాస్ గుప్త



నీలగిరి వార్త:-

ప్రముఖ సేవా తత్పరులు , ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మరియు జాతీయ కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్తా ఢిల్లీ సీఎం రేఖ గుప్తాను అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ మొట్టమొదటి ఆర్యవైశ్య మహిళా ముఖ్యమంత్రి రేఖ గుప్త కవడం యావత్ వైశ్య జాతి గర్వించదగ్గ విషయమని వైశ్యులు రాజకీయాల్లోకి రావడానికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని ఉప్పల శ్రీనివాస్ గుప్త తెలియజేయడం జరిగింది.

# తెలంగాణ వైశ్య కార్పోరేషన్ చైర్మన్ కల్వ సుజాత గుప్త కుమారుడి పెళ్లి వేడుకల్లో

## టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా



నీలగిరి వార్త:-

హైదరాబాద్ హిమాయత్ సాగర్ లోని ఆనంద్ కన్వెన్షన్ లో జరుగుతున్న ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత .కొడుకు సాయి ప్రభు-సౌమ్య గార్ల వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ ఛైర్మెన్, అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త .

# నూతన వధూవరులకు ఆశీస్సులు



ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో మార్చి 6-

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావుతో కలిసి నూతన వధూవరులు కీర్తి-నితీష్ లను ఆశీర్వదించారు. దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి-మంజు దంపతుల కూతురు కీర్తి పెళ్లి అల్లూరు మహేష్ రెడ్డి-రాధికల కుమారుడు నితీష్ తో మాదాపూర్ హైటెక్స్ ప్రాంగణంలో గురువారం ఉదయం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు - శ్రీనితరావు తదితర ప్రముఖులతో కలిసి అక్షింతలు వేసి, పుష్పగుచ్ఛమిచ్చి ఆశీస్సులు అందజేశారు. నూతన వధూవరుల తల్లితండ్రులు, కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపా రు.

# ఎంపీ వద్దిరాజు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్సీ తక్కళ్లపల్లిలతో కలిసి నూతన వధూవరులకు ఆశీస్సులు



ఖమ్మం నీలగిరి వార్తా బ్యూరో మార్చి 6
రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు, ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావులతో కలిసి నూతన వధూవరులు ప్రీతిరెడ్డి-భరత్ చంద్రారెడ్డిలకు తమ ఆశీస్సులు అందజేశారు.దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర రెడ్డి-మంజుల దంపతుల కూతురు ప్రీతిరెడ్డి పెళ్లి అలూరు భరత్ చంద్రారెడ్డితో శంషాబాద్ జీఎమ్మార్ అరేనాలో గురువారం ఉదయం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్, ఎమ్మెల్సీ రవీందర్ రావు తదితర ప్రముఖులతో కలిసి హాజరై పుష్పగుచ్ఛమిచ్చి, అక్షింతలు వేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు.వారి తల్లిదండ్రులు,కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# ఆజంజాహి మిల్లు కార్మిక భవన స్థలం మరోసారి సర్వే



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
బుధవారం రోజున కలెక్టర్ కి ఆజంజాహి మిల్లు భూముల పరిరక్షణ జేఏసీ ఆధ్వర్యంలో మ్యుటేషన్ రద్దుచేయాలని డిడి సర్వే చేయాలని, వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. అందులో భాగంగానే గురువారం న మరోసారి సర్వే జరిపేందుకు %ాూణ% అధికారి శ్రీ దేవరాజ్ , %ణూా% అధికారి భుజంగరావు, సర్వేయర్ సందీప్ , సర్వే జరిపేందుకు వచ్చారు. అందు బాటులో ఉన్నటువంటి ఆజంజహి కార్మిక భవన భూ పరిరక్షణ జేఏసీ ప్రతినిధులు అధికారులను కలసి మాట్లాడడం జరిగింది. కార్మికులకు అన్యాయం జరగకుండా నిజం నిర్భయంగా తెలుపాలని కోరాము. కార్మికులు %జీూాజ% నాయకులు %ాూణ% సర్వే వద్దు %ణణ% సర్వే చేయాలని అన్నారు. మేము కలెక్టర్ పంపగా వచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమములో గంగుల దయాకర్, ఆకెన వేంకటేశ్వర్లు, పెరుమాళ్ళ లక్ష్మణ్, డా. కొనతం కృష్ణ, ఇనుముల శ్రీనివాస్, ఆరేల్లి కృష్ణ, జన్ను రమేష్, కోమాకుల నాగరాజు, భాస్కర్ కార్మికులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ చేసిన హెూంగార్డ్‌ను సత్కరించిన సిపి



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
సుధీర్ఘ కాలం వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో హెూంగార్డ్ విధులు నిర్వహించి పదవీ విరమణ చేసిన హెూం గార్డ్ మొహిన్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ గురువారం సీపీ కార్యాలయములో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. భవిష్యత్ లో ఆరోగ్య పట్ల శ్రద్ధ వహించాలని సిపి పదవి విరమణ చేసిన హెూం గార్డ్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీలు రవి సురేష్ కుమార్, ఏసీపీ నాగయ్య, ఆర్.ఐ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# సీఎం సభ స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



స్టేషన్ ఘనపూర్ నీలగిరి వార్త.
ఈ నెల 16వ తేదీన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పర్యటన నేపథ్యంలో రఘునాథ్ పల్లి మండలం, గోవర్ధనగిరి గ్రామ పరిధిలో జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న స్థలన్ని సీఎం సభా ఏర్పాట్ల కోసం మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అధికారులు, స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సభా ఏర్పాట్లకు అనువుగా ఉంటుందా, ప్రధాన వేదిక ఎక్కడ ఏర్పాటు చేయాలి, పార్కింగ్ ఎక్కడ ఉండాలి అనే అంశాలపై అధికారులు, నాయకులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, పోలీస్ శాఖ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పినపాక నియోజకవర్గం అధ్యక్షులుగా తుమ్మల కిరణ్ కుమార్ నియామకం



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త
సారపాకలో మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడిపోల్ రాజ్ నాయకత్వంలో జరిగిన పినపాక నియోజకవర్గం మాల మహానాడు ముఖ్య నాయకుల సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు పూల.రవీందర్ హాజరై సారపాకకు చెందిన తుమ్మల కిరణ్‌కి పినపాక నియోజకవర్గం అధ్యక్షులుగా నియామక పత్రం అందజేయడం జరిగింది.. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పూల రవీందర్ సీనియర్ నాయకులు మాట్లాడుతూ జిల్లాలో మాల మహానాడు బలోపేతం చేసే దిశగా జిల్లాలో ఐదు నియోజకవర్గాలలోని నియోజకవర్గ కమిటీలు వేసే భాగంగా పినపాక నియోజకవర్గం అధ్యక్షులుగా తుమ్మల కిరణ్ నియమించడం జరిగిందని రాష్ట్రంలో ఉన్నటువంటి మాల సంఘాలన్నీ జాతీయ అధ్యక్షులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలో ఏదో ఒక పార్టీలకు తొత్తులుగా ఉన్న సంఘాలేనని అందుకే ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాటం నీరుగారుతుందని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు ఎర్రమళ్ళ రాములు గారి నాయకత్వంలో ఏ పార్టీలకు తొత్తుగా లేకుండా స్వతంత్రంగా ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాడే ఉద్యమం చేపడుతామని, ప్రతి ఒక్క జాతీయ రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షులు మేక వన్న పులి లెక్క లేరని,పులి వన్నె మేకలు లెక్క ఉన్నారని రానున్న కాలంలో రాష్ట్రవ్యాప్తంగా మాల మహానాడు బలోపేతం చేసి మాల మహానాడు ఒక సంఘం కాకుండా ఒక రాజకీయ శక్తిగా ఎదిగే అవసరం ఉందని భవిష్యత్తులో రాజకీయ పార్టీ స్థాపించి ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకంగా పోరాడుతామని తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా పినపక నియోజకవర్గం అధ్యక్షులుగా ఎన్నికైన తుమ్మల.కిరణ్ మాట్లాడుతూ భవిష్యత్తులో నియోజకవర్గంలో మాల మహానాడు బలోపేతానికి,ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాడడానికి నియోజకవర్గంలో మాలమహానాడు బలే పోతాం చేస్తానని నాపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పజెప్పినందుకు జిల్లా అధ్యక్షులు పూల. రవీందర్ జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి. పాల్రాజ్ జిల్లా ఉపాధ్యక్షులు నవతన్ గార్లకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భూపల్లి నరసింహారావు,గుర్రాల.సుదర్శన్,కొట్టె.అనిల్, ఇలంగి లాలయ్య ,బర్ల.రామకృష్ణ,దారా.కార్తీక్,పాటి.అశోక్, జినుగు. దాస్, చెలికాని రమేష్, ప్రభాకర్, కొంగా మహేష్,మాచర్ల.సంపత్,కోడిరెక్కల.రంజిత్,పంగి.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులు వున్నారనే ధ్కెర్యాన్ని ప్రజలకు కలిగించాలి






## వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
పోలీసులు వున్నారు మనకు సాయం చేస్తారనే ధ్కెర్యాన్ని ప్రజలకు కలిగించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ పోలీస్ సిబ్బందికి సూచించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పెట్రొకార్, ఇంటర్ సెప్టార్‌కార్, హైవే పెట్రోలింగ్ విధులు పోలీస్ సిబ్బందితో వరంగల్ పోలీస్ కమిషనర్ గురువారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో సమావేశాన్ని ఏర్పాటు చేసారు. ఈ సమావేశంలో ముందుగా సిబ్బంది ఎవిధమై విధులు నిర్వహిస్తున్నారని పోలీస్ కమిషనర్ సిబ్బందిని అడిగితెలుసుకున్నారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఫిర్యాదు వచ్చిన వెంటనే సిబ్బంది స్పందించి ఫిర్యాదు వద్దకు చేరుకోని వారి సమస్యను అడిగి తెలుసుకొని పరిష్కారించడం లేదా పోలీసు స్టేషన్ అధికారి దృష్టికి తీసుకవెళ్ళడం చేయాలని, ప్రధానంగా పెట్రొలింగ్ నిర్వహించే సిబ్బంది విజుబుల్ పోలీసింగ్‌లో భాగంగా నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని, ముఖ్యంగా రద్దీ ప్రాంతాల్లో పెట్రోలింగ్ అధికంగా చేయాలని, నేరం జరిగిన తరువాత పోలీసులు వెళ్ళేదాని కన్నా నేరం జరగకుండా చేయడం మంచిదని, ఇది దృష్టిలో పెట్టుకొని పెట్రోలింగ్ విధులు నిర్వహించాలని,అలాగే రాత్రి సమయాల్లో ప్రజలు మనపై వున్న నమ్మకానికి తగ్గట్లుగా పెట్రొలింగ్ చేసి చోరీలను నియంత్రించాలని, పెట్రో సిబ్బంది పెట్రోలింగ్ మాత్రమే కాకుండా ఎద్కెనా ట్రాఫిక్ సమస్య వచ్చినప్పుడు కూడా వేంటనే స్పందించి ట్రాఫిక్ క్రమబద్ధీకరించాలని. ఫిర్యాదుదారుల మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ తెలంగాణ పోలీస్ శాఖ కీర్తి ప్రతిష్టలు పెంచాలని పోలీస్ కమిషనర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు డిసిపి రవి, పోలీస్ కంట్రోల్ రూం ఇన్స్‌స్పెక్టర్ విశ్వేశ్వర్, ఐటీకోర్ ఇన్స్‌స్పెక్టర్ శ్రీనివాస్ పాల్గోన్నారు.

# కాకతీయ మ్యూజికల్ గార్డెన్ పునరుద్ధరణ పనులు త్వరితగతిన పూర్తి చేయండి

## కూడా వైస్ చైర్మన్ బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖడే



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
కూడా ఆధ్వర్యంలో కొనసాగుతున్న కాకతీయ మ్యూజికల్ గార్డెన్ పునరుద్ధరణ పనులను త్వరితంగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కూడా వైస్ చైర్మన్, జి డబ్ల్యు ఎం సి కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు.గురువారం వరంగల్ నగరంలోని కాకతీయ మ్యూజికల్ గార్డెన్ అభివృద్ధి పనుల పురోగతిని అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో కమిషనర్ పరిశీలించారు. కొనసాగుతున్న ఫౌంటెన్ పనులను పరిశీలించి సమర్థ నిర్వహణకు పలు సూచనలు చేసి త్వరితంగా గ్రీనరీ ఏర్పాటు చేయాలన్నారు.ఈ సందర్భంగా భద్రకాళి చెరువులో తీస్తున్న పూడికతీతను పరిశీలించి కుడా ఆధ్వర్యంలో మూడు లక్షల క్యూబిక్ మీటర్ల పూడికతీత లక్ష్యం కాగా ఇప్పటివరకు 50 వేల క్యూబిక్ మీటర్లు డిసిల్టేషన్ చేయడం జరిగిందని, వేగవంతంగా లక్ష్యాన్ని సాధించాలని అధికారులకు సూచించారు.అనంతరం ఖిలా వరంగల్ లోని ఏకాశిల పార్కును కమిషనర్ సందర్శించి నగర ప్రజల సౌకర్యార్థం పార్కును మరింత అభివృద్ధి చేసి సౌకర్యాలు కల్పించుటకు గాను టాయిలెట్లు, కిచెన్, డైనింగ్ హాల్, ఓపెన్ థియేటర్, కాటేజీలతో పాటు చెరువు చుట్టూ బండ్ ను అభివృద్ధి చేయుటకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను కోరారు. కమిషనర్ వెంట కుడా ప్రాజెక్టు అధికారి అజిత్ రెడ్డి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భీమ్రావు తదితరులు ఉన్నారు.

# మోటార్ పంపుకు మరమత్తులు చేపట్టి వినియోగంలోకి తీసుకురండి



## నగర మేయర్ గుండు సుధారాణి కేయూసీ ఫిల్టర్ బెడ్ ఆకస్మిక తనిఖీ

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
మోటార్ పంపుకు యుద్ధ ప్రాతిపదికన మరమత్తులు చేపట్టి వినియోగంలోకి తీసుకురావాలని నగర మేయర్ గుండు సుధారాణి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం కాకతీయ ఫిల్టర్ బెడ్ (కే యు సి) ను మేయర్ ఆకస్మికంగా తనిఖీ చేసి ఫిల్టర్ బెడ్ లో ఇటీవల దెబ్బతిన్న నీటి సరఫరా మోటార్ పంపు ను పరిశీలించి వినియోగంలోకి తీసుకురావడానికి ఇంజనీరింగ్ అధికారులకు తగు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వేసవి కాలం నేపథ్యంలో నీటి సరఫరాలో ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని ఫిల్టర్ బెడ్ యందు గత 3 రోజులుగా పని చేయకుండా ఉన్నా మోటార్ ను పరిశీలించి కాంట్రాక్టర్ అధికారులతో మాట్లాడి నీటి కొరత రాకుండా ముందస్తు గా చర్యలు చేపట్టాలని ఎప్పటికపుడు యంత్రాల పని తీరును పరిశీలించాలని నిర్వహిస్తున్న రిజిస్టర్ ను మేయర్ పరిశీలించి సూచనలు చేశారు.ఫిల్టర్ బెడ్ లో గల పురాతన నీటి పంపింగ్ స్టేషన్ ను మేయర్ పరిశీలించి ప్రస్తుతం పని తీరు ను అడిగి తెలుసుకున్నారు.ఫిల్టర్ బెడ్ ఆవరణ లో వృథాగా ఉన్న పైప్ లను గమనించి అవసరమైన చోట పైప్ లైన్ ల ఏర్పాటు లో వినియోగించాలని అధికారులకు సూచించారు.ఫిల్టర్ బెడ్ ఆవరణ లోగల రాణి రుద్రమ చిత్రం గల ప్రాంతం లో గులక రాళ్ళ ను ఆకర్షణీయం గా తీర్చిదిద్ది హార్టికల్చర్ వారి సహకారం తో ఆ ప్రాంతం లో గ్రీనరీ ఏర్పాటు చేయాలని మేయర్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఈ ఈలు మహేందర్ మాధవి లత సంతోష్ బాబు డి ఈ రాజ్ కుమార్ ఏఈలు హరికుమార్ సరిత తదితరులు పాల్గొన్నారు.

# ఆజంజాహి మిల్లు కార్మిక భవన స్థలం మరోసారి సర్వే



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
బుధవారం రోజున కలెక్టర్‌కి ఆజంజాహి మిల్లు భూముల పరిరక్షణ జేఏసీ ఆధ్వర్యంలో మ్యుటేషన్ రద్దుచేయాలని డిడి సర్వే చేయాలని, వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. అందులో భాగంగానే గురువారం న మరోసారి సర్వే జరిపేందుకు ఎడి అధికారి శ్రీ దేవరాజ్ , డిఎ అధికారి భుజంగరావు, సర్వేయర్ సందీప్ , సర్వే జరిపేందుకు వచ్చారు. అందుబాటులో ఉన్నటువంటి ఆజం జహి కార్మిక భవన భూ పరిరక్షణ జేఏసీ ప్రతినిధులు అధికారులను కలసి మాట్లాడడం జరిగింది. కార్మికులకు అన్యాయం జరగకుండా నిజం నిర్భయంగా తెలుపాలని కోరాము. కార్మికులు జెఎసి నాయకులు ఎడి సర్వే వద్దు డిడి సర్వే చేయాలని అన్నారు. మేము కలెక్టర్ పంపగా వచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమములో గంగుల దయాకర్, ఆకెన వేంకటేశ్వర్లు, పెరు మాళ్ళ లక్ష్మణ్, డా. కొనతం కృష్ణ, ఇనుముల శ్రీనివాస్, ఆరేల్లి కృష్ణ, జన్ను రమేష్, కోమాకుల నాగరాజు, భాస్కర్ కార్మికులు పాల్గొన్నారు.


# కరెంటు సమస్యలకు చెక్ పెట్టనున్న అధికారులు





భద్రాచలం టౌన్ నీలగిరి వార్త
భద్రాచలంలోని కొన్ని కాలనీలలో వేసవి కాలం వస్తే కరెంటు సమస్యలు తలెత్తేవి. ఈ నేపథ్యంలో విద్యుత్ అధికారులు వేసవి సమయంలో ప్రజలకు కరెంటు కష్టాలు లేకుండా వివిధ కాలనీలలో 28 కొత్త ట్రాన్స్ఫార్మర్లను సిద్ధం చేశారు. ఒక కోటి 50 లక్షల నిధులతో 28 ట్రాన్స్ఫార్మర్లను వివిధ కాలనీలలో ఏర్పాటు చేశారు. ఈరోజు 12 ట్రాన్స్ఫార్మర్లను విద్యుత్ ఉన్నత అధికారులు ఎస్ ఈ దామోదర్, డి ఈ జీవన్ కుమార్, ఏ ఈ రాజారావు తో పాటు విద్యుత్ లైన్ మెన్ లు, సిబ్బంది స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణ దేవాలయంలో రేపు రుక్మిణి సమేత వేణుగోపాల స్వామికి తిరు కళ్యాణ మహెూత్సవము



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త
భద్రాచల,శ్రీకృష్ణ దేవాలయంలో రేపు రుక్మిణి సమేత వేణుగోపాల స్వామికి శ్రీ కృష్ణ దేవాలయంలో తిరు కళ్యాణ మహెూత్సవము అత్యంత వైభవముగా జరుగును, ఉదయం 8:00 గంటలకు అభిషేకంతో ప్రారంభమై అలంకరణ ,పూజలతో, సాయంత్రం 6 గంటలకు కళ్యాణం ప్రారంభమగును. కావున భక్తులంతా విచ్చేసి ఈ తిరు కళ్యాణ మహెూత్సవం ను తిలకించి అలాగే,7:30 గంటల నుండి స్వామివారి,అన్నదాన మహెూత్సవ కార్యక్రమం స్వీకరించి, స్వామి కృపకు పాత్రులు కాగలరని కోరుచున్నాము.

ఇట్లు
ఆలయ కమిటీ భద్రాచలం,
శ్రీకృష్ణదేవాలయం.

# నూతన సోలార్ ఎనర్జిటిక్‌ను ప్రారంభించిన పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

## జ్యోతి ప్రజ్వలన చేసిన వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి.



హనుమకొండ నీలగిరి వార్త.
గురువారం హనుమకొండ నియోజవర్గంలో మండు రఘు నూతన సోలార్ ఎనర్జిటికను ప్రారంభించిన హనుమకొండ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసిన గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి ఈ కార్యక్రమంలో నాగవల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు .